




## గ్రూప్ 1 ఉద్యోగాలు సాధించిన అభ్యర్థులను సన్మానించిన కలె క్టర్

ఆదిలాబాద్ బ్యూరో, సెప్టెంబర్ 30, (ప్రజా జ్యోతి)



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్ర తిష్టాత్మకంగా చేపట్టిన గ్రూప్ 1 పరీక్షలలో ఉద్యోగాలు సాధిం చిన అభ్యర్థులను జిల్లా కలెక్టర్ రాజర్షి షా ఘణంగా సత్కరిం చారు.గ్రూప్-1లో ఎంపీడీవోగా విజయం సాధించిన తుడుం లవకుమార్, పాటిల్ జ్యోత్స్న ఉట్నూరు మండలం కొత్తగూడ ప్రాంతానికి చెందిన తుడుం లవకుమార్ , బజార్ హత్నూర్ మండలం గిన్నూర్‌కు చెందిన పాటిల్ జ్యోత్స్న గ్రూప్-1 పరీక్ష లో విజయవంతంగా ఎంపీడీ వో గా ఎంపికయ్యారు.ఈ సం దర్భంగా మంగళవారం వారు జిల్లా కలెక్టర్ రాజర్షి షా ని మ ర్యాదపూర్వకంగా కలసి, శాలు వాతో సన్మానించారు. ఈ సం దర్భంగా కలెక్టర్ వారిని అభి నందించి, రాష్ట్ర సేవలో బాధ్య తాయుతంగా విధులు నిర్వ హించాలని సూచించారు.అదనపు కలెక్టర్ శ్యామలా దేవి తో కలిసి వీరిని శాలువా తో సత్కరించి, జ్ఞాపికను అంద జేశారు.గ్రూప్-1లో ఎంపిక కా వడం ద్వారా తుడుం లవకు మార్, పాటిల్ జ్యోత్స్న తమ కుటుంబాలకు గర్వకారణంగా నిలిచారు. వీరి విజయాలు ఇతరులకు ప్రేరణగా నిలవాల ని ఆకాంక్షించారు.వీరితో పా టు కుటుంబ సభ్యులు కూడా పాల్గొన్నారు.

# స్థానిక సంస్థల ఎన్నికలకు పకడ్బందీగా ఏర్పాట్లు

### జిల్లా కలెక్టర్ రాజర్షి షా

### స్థానిక ఎన్నికలు 2025 పొలి టికల్ పార్టీ ప్రతినిధులతో స మావేశం



ఆదిలాబాద్ బ్యూరో, సెప్టెంబర్ 30, (ప్రజా జ్యోతి)



స్థానిక సంస్థల ఎన్నికల నిర్వా హణ కోసం పకడ్బందీగా ఏర్పా ట్లు నిర్వహిస్తున్నట్లు జిల్లా కలె క్టర్ రాజర్షి షా తెలిపారు.2వ ఆర్డినరీ ఎలక్షన్స్,2025గ్రామ పంచాయతీ ఎన్నికలు సంద ర్భంగా మంగళవారం వివిధ రా జకీయ పార్టీ ప్రతినిధులతో కలెక్టరేట్ సమావేశ మందిరం లో జిల్లా కలెక్టర్ రాజర్షి షా, జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్, అదనపు కలెక్టర్ లు శ్యామలా దేవి, రాజేశ్వర్, ట్రైనీ కలెక్టర్ సలోని లతో కలిసి సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాజర్షి షా మాట్లా డుతూ ఎంపీటీసీ, జడ్పీటిసి, గ్రామపంచాయతీ సర్పంచ్ ఎన్నికల నిర్వహణకు పకడ్బం దీ ఏర్పాట్లు చేయడం జరుగు తుందని,జిల్లాలో మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ (ఎన్నికల నియ మావళి) అమలులో ఉంద న్నారు. జిల్లాలో ఎంపీటీసీ, జె డ్పీటీసీ, గ్రామపంచాయతీ స ర్పంచ్ ఎన్నికల నిర్వహణకు రాష్ట్ర ఎన్నికల కమిషన్, ప్రభు త్వ ఆదేశాలు నిబంధనల ప్ర కారం పకడ్బందీ ఏర్పాట్లు చే యాలని సంబంధిత అధికారు లను జిల్లా కలెక్టర్ ఆదేశించా రు.జిల్లాలో రెండు డివిజన్ లు, ఎంపీపీ 20, గ్రామ పంచాయి తీలు 473, వార్డులు 3870, పోలింగ్ కేంద్రాలు 3888, షె డ్యూల్ ఏరియా గ్రామ పంచా యితీలు 251, ఎస్ టి జనాభా గ్రామ పంచాయతీలు 15, నా న్ షెడ్యూల్ ఏరియా జిపి లు 207, పోలింగ్ లోకేషన్ 514, ఉన్నాయని తెలిపారు. 3 ద ఫాలుగా ఫేస్ 1 లో రెవెన్యూ డివిజన్ ఉట్నూర్, అదిలాబా ద్ పరిధిలోని ఇంద్రవెల్లి, ఉ ట్నూర్, నార్నూరు, గాధిగూడ, సిరికొండ, ఇచ్చోడ మొత్తం జి పిలు 166, వార్డులు 1390 పో లింగ్ కేంద్రాలు 1408, ఫేస్ %××% లో అదిలాబాద్ డివిజన్ పరి ధిలో అదిలాబాద్, మావల, బేల, జైనథ్, సాత్నాల, భోరజ్, తాంసి, భీంపూర్ మొత్తం జి పిలు 156, వార్డులు 1260, పో లింగ్ కేంద్రాలు 1260 , ఫేస్ %×××% లో అదిలాబాద్ డివిజన్ లో బోథ్, సోనాల, బజార్ హత్నూ ర్, నెరడిగొండ, గుడిహత్నూర్, తలమడుగు మొత్తం జిపి లు 151, వార్డులు 1220, పోలింగ్ కేంద్రాలు 1220,%×,××,×××% గ్రాండ్ మొత్తం జిపి లు 473, వార్డులు 3870, పోలింగ్ కేంద్రాలు 388 8, జంబో బ్యాలెట్ బాక్స్ లు 3755 , మీడియం బాక్సులు 145, స్మాల్ బాక్స్ లు 2915 అందుబాటులో ఉన్నాయని, రూరల్ ఓటర్లు పురుషులు 219652, స్త్రీలు 230313, ఇత రులు16, మొత్తం 449981, స్టే జ్ 1 రిటర్నింగ్ అధికారులు 141 మందికి ,141 అసిస్టెంట్ ఆర్వోలు లను నియమించి ఇప్పటికే శిక్షణ పూర్తి చేయడం జరిగిందనీ ఆన్నారు.స్టేజ్ 2 లో 549 రిటర్నింగ్ అధికారులకు 4 క్లస్టర్లలో శిక్షణ ఇవ్వడం జరి గిందని అన్నారు.ప్రిసైడింగ్ అ ధికారులు 1515, ఇతర పో లింగ్ అధికారులు 3751 వీ రికి అక్టోబర్ 6వ తేదిన శిక్షణ ఇవ్వడం జరుగుతుందని తెలిపారు.గ్రామపంచాయతీ లకు సంబంధించిన సర్పంచ్ ఎన్నికలు జిల్లాలో మూడు ద ఫాలుగా నిర్వహించే ఎన్నిక లకు ఆర్వోలు, అసిస్టెంట్ ఆ ర్వోలు , పోలింగ్ కేంద్రాలు ద్వా రా ఎన్నికలు నిర్వహించడం కోసం సిద్ధంగా ఉండాలని ఆదేశించారు. ఎన్నికల నియ మావళి అనుసరించి జిల్లా స్థా యి అధికారులు అందరిని నోడల్ అధికారులుగా నియ మించి ఆదేశాలు జారీ చేయ డం జరిగిందని, మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ ఎన్నికల నియమా వళి నీ తూచ తప్పకుండా పా టించాలని ఆన్నారు.స్థానిక సంస్థల ఎన్నికల ప్రకటన వ చ్చినందున నిర్వహణకు కావ లసిన ఏర్పాట్లు, బందోబస్తు, అధికారులు, సిబ్బంది నియా మకం, బ్యాలెట్ బాక్సులు, బ్యాలెట్ పేపర్లు, రక్షణ ఏర్పా ట్లు ఇతర ఎన్నికల అంశాలకు సంబంధించి అధికారులు ఎన్ని కల సంఘం నిబంధనలను ఖ చ్చితంగా పాటించాలని తెలి పారు. ఓటర్లను ప్రభావితం చే సే ప్రచార అంశాలను వెంటనే తొలగించాలని, మీడియాలో వచ్చే ప్రకటనలు, సోషల్ మీ డియాలో ప్రచారంపై ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు. జెడ్.పి.టి.సి., ఎం.పి.టి.సి. ఎ న్నికలు ప్రతి జిల్లాలో రెండు వి డతలలో నిర్వహించడం జరు గుతుందని, సర్పంచ్, వార్డు మెంబర్ల ఎన్నికలు ఎంపిక చే యబడిన జిల్లాలలో మూడు విడతలుగా, మిగతా జిల్లాల లో రెండు విడతలుగా నిర్వ హించడం జరుగుతుందని తె లిపారు. ఎన్నికల నోటీసు జా రీ, ఓటర్ల జాబితా ప్రదర్శన, నామినేషన్ల దాఖలు, పరిశీ లన, చెల్లుబాటయ్యే నామినే టెడ్ అభ్యర్థుల జాబితా, అప్పీ లు, అప్పీళ్ల పరిష్కరణ, అభ్య ర్థిత్వం ఉపసంహరణ, పోటీ చే యు అభ్యర్థుల జాబితా ప్రచు రణ, పోలింగ్ నిర్వహణ, రీపో ల్ ఉన్నట్లయితే సంబంధిత ఏ ర్పాట్లు, ఓట్ల లెక్కింపు, ప్రకట న ప్రతి అంశాన్ని ఎన్నికల సం ఘం నిబంధనలకు లోబడి ని ర్వహించాలని, ఎలాంటి పొర పాట్లకు తావు లేకుండా ఎన్నిక ల నిర్వహణ సజావుగా చేప ట్టాలని ఆన్నారు.

## మంచిర్యాలలో కన్నుల పండుగగా సద్దుల బతుకమ్మ వేడుకలు





మంచిర్యాల ,30,సెప్టెంబర్ (ప్రజాజ్యోతి )

మంచిర్యాల పట్టణం లో సోమవారం రాత్రి జరిగిన సద్దుల బతుకమ్మ వేడుకలు కన్నుల పండుగగా జరిగాయి. అపార్ట్మెంట్ ల వద్ద నిర్వహించిన బతుకమ్మ సంబరాలు అంబరాన్నంటాయి .చీకటి పడ్డ తర్వాత మొదలు పెట్టి తెల్ల వారు ఝాము వారు సద్దుల బతుకమ్మను ఆడారు .పట్టణం లోని రామనగర్, కాలేజీ రోడ్డు ,పాతమంచిరాయల, హమాలి వాడ ,సుర్యనగర్ తదితర ప్రాంతాల్లోని అపార్ట్మెంట్ ల వద్ద అలాగే కాలనీల వద్ద బతుఅకమ్మ పాటలు పాడుతూ సంతోషంగా గడిపారు .ఉదయం నుంచే తంగేడు పూవు ,బంతి పూలు, కట్ల పూలు , చామంతి పూలు,సీతమ జడలు లాంటి రక రకాల తీరొక్క పూలతో బతుకమ్మలను పేర్చి పూలతో పెద్ద ,చిన్న బతుకమ్మలు పేర్చారు . మహిళలు,యువతులు,చిన్నారులు నూతన వస్త్రాలను ధరించి పసుపుతో గౌరమ్మను చేసుకుని మొక్కుకుని బతుకమ్మలను ఒక చోట పెట్టి వాటి చుట్టూరా తిరుగుతూ పాటలు,పాడారు ,కోలాటం ఆడారు . చాల చోట్ల డి.జే లు ఏర్పాటు చేయడం తో ఇతర పాటలకు కూడా నృత్యాలు చేసి ఆనందించారు . బతుకమ్మ బతుకమ్మ ఉయ్యాలో అంటూ బతుకమ్మ పాటలు పాడుతూ ఆడారు.ఎంగిలి బతుకమ్మ తో ఆదివారం ప్రారంభమైన బతుకమ్మ సోమవారం రోజు రాత్రి సద్దుల బతుకమ్మతో ముగిసింది. అనంతరం కాలేజీ రోడ్డులోని గోదావరి నది వద్దకు వెళ్లి బంగారు బతుకమ్మ పోయిరావమ్మా..మల్లీరావమ్మా అని పాటలు పడుతూ నదిలో వదలి ఇళ్ళకు తిరిగి వచ్చారు .గోదావరి నది ప్రవహిస్తుండటం తో నీరు మెట్లు దాటి ముందుకు వచ్చింది . దాంతో పోలీసు ఉంటాదికారులు బందోబస్తు ఏర్పాట్లు ఎవరిని నడిలోపలల లోతుకు వెళ్ళకుండా బతుకమ్మలను నీటిలో మహిళలు వదిలి పెట్టేలా అక్కడ మంది శాయకులను కూడా ఏర్పాటు చేశారు .అలాగే రాల్లవాగు , హైటెక్ సిటి లోని రాముని చెరువు ,అలాగే సమీపం లో ఉన్న చెరువులు, కుంటలలో సదూల బతుకమ్మలను వదలి పెట్టారు .అనంతరం వాయనాలు ఇచ్చి పుచ్చుకున్నారు



## ఎవరికైనా పదవి విరమణ తప్పదు

మంచిర్యాల ,30,సెప్టెంబర్ (ప్రజాజ్యోతి)

సింగరేణి సంస్థ లొఅ కానీ , ఇతర ఏ ఉద్యోగం లో చేరిన ప్రతి ఉద్యోగికి ఎవరికైనా పదవి విరమణ తప్పదని వక్తలు అన్నారు . శ్రీరాంపూర్ ఏరియాలోని ఇంటర్నల్ ఆడిట్ కార్యాలయం లో సుదీర్ఘ కాలం పనిచేసి పదవి విరమణ పొందిన డిప్యూటీ సుపెరిదేంట్ బి .వెంకటేష్ దంపతులను మంగళవారం ఏరియా సింగరేణి కాలరీస్ క్లరికల్ అసోసియేషన్ ( సిక్క) తరపున ఉద్యోగ విరమణ సందర్భంగా ఘనగా సన్మానించారు . ఈ సందర్భంగా వక్తలు మాట్లా డుతూ, సింగరేణి కి సేవలు అందించి పదవి విరమణ పొందివారి అనుభవాలను , సంస్థకు వారు చేసిన కృసి ని తెలుసుకొని సర్వీస్ లో ఉన్న ఉద్యోగులు కూడా సేవలు అందించాలని అన్నారు . ఈ కార్యక్రమంలో సిక్క నాయకులు కన్నం సాంబయ్య, గోసిక మల్లేష్, థౌటం శ్రీనివాస్,జిల్లాల రవి, శ్రావణ్,ఎంబడి సురేష్, ఉప్పు ప్రసాద్, సందీప్, సారంగపాని, నరేష్, రాజు, కిరణ్,ప్రభాకర్, విజయ్, సంతోష్, మహేష్, భాస్కర్,గణేష్,రమాదేవి, మౌనిక, మినిస్టరియల్ సిబ్బంది పాల్గొన్నారు.

# పంచ పరివర్తన్‌లతో సమాజంలో మార్పు





**ఆర్ఎస్ఎస్ ఇండోర్ విభాగ్ ప్రచారక్ బలవత్రి గణేష్ ఇచ్చోడ లో ఘణంగా ఆర్ ఎస్ ఎస్ శతాబ్ది ఉత్సవాలు**

ఇచ్చోడ, సెప్టెంబర్ 30, (ప్రజా జ్యోతి)

ఆదిలాబాద్ జిల్లా ఇచ్చోడలో రాష్ట్రీయ స్వయం సేవక్ సం ఘ శతాబ్ది ఉత్సవాలు ఘనం గా నిర్వహించారు. ఇందులో వక్తగా ఇందూర్ వాస్తవ్యులు, ప్రాంత ప్రచారక్ బలవత్రి గణేష్ పాల్గొన్నారు. దీని దీనిలో పూర్తి గనవేశతో దాదాపు 30 మంది వరకు స్వయం సేవకులు పా ల్గొన్నారు. సంఘ శతాబ్ది ఉత్స వాల్లో భాగంగా ప్రతి కార్యకర్త దేశ ఔన్నత్యాన్ని పెంపొందించ డానికి అత్యవసర పరిస్థితుల్లో ముందు ఉండడానికి స్వయం సేవకులు ముందుండాలని పి లుపునిచ్చారు. ఈ శతాబ్ది ఉ త్సవాల్లో భాగంగా సంఘం పం చ పరివర్తన అనే ఐదు విష యాలపైన దేశవ్యాప్తంగా విస్తృ తమైన పని జరుగుతుందని అన్నారు.'పంచ పరివర్తన్' తో సమాజంలో పరివర్తన, తీసుకు నిరావడానికి 5 విషయాలను ఆచరించినట్లయితే సమా జం లో పరివర్తన జరుగుతుందని తెలిపారు. కుటుంబ ప్రబోధన్ లో భజన్, భోజన్, భాష, భూ ష, భవన్, ముఖ్య మైనవి అని అన్నారు. మరోటి పర్యావర ణం అభివృద్ధి పేరిట పర్యావర ణా నికి చేటు కలిగించటం ద్వా రా మానవుడు తన కూర్చున్న కొమ్మను తానే నరుక్కుంటు న్నాడు. భోగలాలసత కాదు, త్యాగభావన కావాలని, పాశ్చా త్య భావన యాంత్రికతను, భౌతికవాదాన్ని ప్రోత్సహిస్తే హిందుత్వం సమగ్ర దృష్టిని, త్యాగభావనను ప్రవచించిం దని, శాశ్వత ఆనందాన్ని పొం దాలంటే కోరికలను తగ్గించు కోవాలని, భగవద్గీత పేర్కొం దని అన్నారు. కోరికలను త గ్గించుకోవడం వల్ల వస్తూత్ప త్తిలో ప్రకృతి శోషణ ఉండదని, భోగవాదం ఆశకు, శోషణకు, హింసకు దారితీస్తే త్యాగం, శాంతిని స్తుందని,త్యాగభావన ద్వారా హిందుత్వం ప్రపంచ ప్ర గతికి నమూనాను అంది స్తుం దని అన్నారు. సమరసత హిం దువులందరినీ సంఘటితం చేయడం సంఘం లక్ష్యం అ న్నారు. దీనికొక ఆధారం అవ సరమని, మానవుని మనోల క్షణాన్నిబట్టి ఇది భావాత్మకమై ఉండాలని అన్నారు. "అస్పృ శ్యత తప్పు, అది తప్పుకాక పోతే ప్రపంచంలో మరేదీ త ప్పుకాదు" అని మనమందరం ప్రకటించాలని అన్నారు. సమా జ సమతా లక్ష్యసాధనకు అన్ని రకాల మనుష్యుల మద్ద తును, సహకారాన్ని పొం దవ లసి ఉంటుందని, మన సమా జంలో ఎందరో ధర్మగురువులు సాధుపుంగ వులు, పండితు లు ఉన్నారని, వారందరికీ సా మాన్య ప్రజల మనస్సులపై ఎంతో ప్రభావం ఉందని,మన లక్ష్యసాధనలో వారి సహకారం కావాలని అన్నారు. ప్రాచీన సంప్రదాయాలను దృఢంగా విశ్వసించినవారు వాటిని మా ర్పు చేయడానికి అంగీకరించర ని, అంతమాత్రంచేత వారి స ద్భావనలను తక్కువగా అంచ నావేయడం తగదని అన్నారు. మనం ధర్మగురువులను సమీ పించి ప్రాచీన ధర్మంలోని శాశ్వ త సత్యాల గురించి, కాలాను గుణంగా పరివర్తింపజేయతగు అంశాల గురించి ప్రజలకు బో ధించవలసిందిగా గౌరవంగా విజ్ఞప్తి చేయాలని అన్నారు. సరైన దృష్టి డాక్టర్జీ సమాజంలో ఒక ప్రత్యేక వర్గం తరచు తీవ్ర విమర్శలకు గు రౌటతోందని, స మాజంలోని ఏ భాగాన్నయినా ఇలా అవమాన పరచడం తగ దని, వారిలోని స్థైర్యాన్ని ప్రోది చేస్తూ సామాజిక పరివర్తనకు క్రొత్తవీ, మరింత మంచివైన ఉ దాహరణలను వారి ముందుం చాలని,దురదృష్టవ శాత్తు మన సమాజంలోని విభేదాల ను విశ్వసించే వారు, సరైన దృ క్పథాన్ని గ్రహించలేనివారు ఉ న్నారని అన్నారు. స్వదేశీ శ తాబ్దాల తరబడి విదేశీ పరి పాలకులు సాగించిన అణచి వేత విధానాల ఫలితంగానే భారత్ ప్రగతి సాధనలో ప్రపం చ దేశాలతో పోటీపడలేక వెను కబడి పోయిందని అన్నారు. స్వాతంత్ర్యం రాగానే భారత్ సిరిసింపదలతో తులతూగగల స్వావలంబ దేశంగా అవతరిం చగల దని భారతీయులు భా వించారు కానీ అలా జరగలే దని అన్నారు. ఆచరణలో స్వదేశీ ఒక వినియోగదారుడి గా స్వదేశీ ఉత్పత్తులను మాత్ర మే ఉపయోగించాలని, ధర ఎక్కువే అయినా మానసికంగా సిద్ధపడాలని. మన ఉత్పత్తి దారులు కూడా సంపూర్ణ శక్తితో పనిచేస్తూ నాణ్యమైన వస్తువు లను ఉత్పత్తి చేయాలని అ న్నారు. దేశంలోని శాస్త్రవేత్త లు, టెక్నీషియన్లు, పరిశోధకు లు, నేడు ఎదురవుతున్న సవా ళ్లకు దీటుగా ప్రతిభ, నైపుణ్యా లను ప్రదర్శించాలని అన్నారు. భారతీయమైన టెక్నాలజీని అభివృద్ధి చేయాలని, స్వభాష ను ఉపయోగించడం, స్వదేశీ వేషధారణ, ఆహారపద్ధతులు, గృహ నిర్మాణం. సాధారణ చ ర్మకారులు తయారుచేసిన చె ప్పులను వాడడం, గోసంపద వృద్ధికి కృషిచేయాలి. దేశంలో వచ్చిపడుతున్న ప్రమాదాలను ప్రభుత్వం గమనిస్తూ తన వి ధానాలను పునః పరిశీలించు కోవాలని అన్నారు. ఈ దిశలో గత దశాబ్ద కాలంగా మన దే శం స్వావలంబి భారత దిశగా ప్రయాణిస్తుండటం శుభపరిణా మంగా భావించి మనందరం ఈ విషయంలో మరింత క్రియా శీలకంగా ఉందామనిఅన్నారు. పౌర విధులు మన దేశంలో హ క్కుల కంటే విధులకు అధిక ప్రాధాన్యం ఇచ్చారని, పౌరుడి గా బాధ్యతలను నిర్వర్తించడం అనేది ఎవరో చూస్తున్నారని కాకుండా స్వీయ క్రమశిక్షణతో సంబంధించినదిగా మనం భా విస్తామని అన్నారు. పంచ పరి వర్తన్ లో పైన పేర్కొన్న అంశా లను మనం ఆచరిస్తూ సమా జంలోకి విస్తృతంగా తీసుకెళ్లి అద్భుత భారతాన్ని నిర్మించాల న్నదే మనందరి సంకల్పం కా వాలని అన్నారు.

## పిప్పల్ దారిలో కుమారి పూజ

బోథ్: సెప్టెంబర్ 30 (ప్రజా జ్యోతి)



దసరా నవరాత్రి ఉత్సవాలలో భాగంగా మంగళవారం బోథ్ మండలంలోని పిప్పల్ దారి గ్రామంలో వేద పండితులు పండరీ శర్మ ఆధ్వర్యంలో కుమారి పూజ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. కుమారి పూజ లో భాగంగా 9 మంది కన్నెపిల్లలకు దుర్గా మాత అమ్మవారి పూజలో వారికి భక్తులందరి సమక్షంలో ఈ కుమారి పూజ లు నిర్వహించారు. ఈ కార్యక్రమ నిర్వహణతో గ్రామం ఆధ్యాత్మిక శోభను సంతరించుకుంది. అనంతరం పండితుడు మాట్లాడుతూ ఈ పూజలో పూజించే తొమ్మిది మంది బాలికలు అమ్మవారి ప్రతిరూపాలకు ప్రాతికగా భావించి పూజలు నిర్వహించినట్లు తెలిపారు. స్త్రీ ఆది పరాశక్తిగా భారతీయ సనాతన సాంప్రదాయంలో గౌరవించబడుతున్నట్టుగా పేర్కొన్నారు. కావున ప్రతి ఒక్కరూ మహిళల పట్ల గౌరవంగా నడుచుకోవాలని హితవు పలికారు. ఈ కార్యక్రమంలో భక్తులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు

## ఘనంగా చండీ హెూమం

బోథ్, సెప్టెంబర్ 30 (ప్రజా జ్యోతి)



ఇంద్రవెల్లి మండలంలోని గిన్నెర బిక్కు తాండ గ్రామంలో కైలాస్ టెక్డి లింభాజీ మహారాజ్ ఆధ్వర్యంలో దుర్గమ్మ నవరాత్రుల సందర్భంగా మంగళవారం ఘనంగా చండీ హెూమాన్ని నిర్వహించారు. అనంతరం మహారాజ్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ఆధ్యాత్మికతను అలవర్చుకోవాలని పిలుపునిచ్చారు. ముఖ్యంగా భక్తి భావనతో సత్ప్రవర్తన అలవడుతుందని పేర్కొన్నారు. కలిసికట్టుగా అందరూ ఐక్యమత్యంతో పండుగలను నిర్వహించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## గంగా నీళ్ల జాతర విజయవంతం

## ఎస్సై శ్రీకాంత్‌కు అడెల్లి గ్రామస్తుల సన్మానం



సారంగాపూర్, సెప్టెంబర్ 30, (ప్రజాజోతి)

సారంగాపూర్ శ్రీ పోచమ్మ దేవస్థానంలో నిర్వహించిన గంగ నీళ్ల జాతర విజయవంతంగా పూర్తయింది. జాతరను సమర్థవంతంగా నిర్వహించినందుకు మంగళవారం పోలీస్ స్టేషన్ ఆవరణలో సారంగాపూర్ ఎస్సై శ్రీకాంత్ కు, అడెల్లి అమ్మవారి విగ్రహాల సైన్యం సభ్యులు, గ్రామస్తులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో అభిలాష్, వెంకటేష్, లక్ష్మణ్, నరేష్, శ్రీను, సాయన్న, సాయి, రవి తదితర గ్రామస్తులు పాల్గొన్నారు.

## పోలింగ్ స్టేషన్ పరిశీలన




బోథ్, సెప్టెంబర్ 30 (ప్రజా జ్యోతి)

బోథ్ మండలంలోని జీడిపల్లి గ్రామంలోని పోలింగ్ కేంద్రాన్ని మంగళవారం ఎంపీడీవో ఎల్ రమేష్ పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణకు అవసరమైన ఏర్పాట్లు పూర్తి చేయాలని కార్యదర్శికి సూచించినట్లుగా పేర్కొన్నారు. ముఖ్యంగా ఎటువంటి లోటుపాట్లు లేకుండా చూడాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీఓ అతుల్ కుమార్, కార్యదర్శి, సమ్రిన్ సుల్తానా, తదితరులు పాల్గొన్నారు.

# భూ అక్రమార్కులపై కఠిన చర్యలు

- పేదల భూమీ కబ్జాకు ప్రయ త్నం
- అట్రాసిటీ కేసులో నిందితుడి అరెస్ట్, రిమాండ్
- ఇదివరకే పలు కేసులలో ప్రధా న నిందితుడిగా ఉన్న వ్యక్తి
- రౌడీయిజం చేసే ఎంతటి వారి నైనా ఉపేక్షించేది లేదు
- ప్రజలకు న్యాయం చేసే దాకా పోలీసు వ్యవస్థ అండ
- నకిలీ పత్రాలు సృష్టించి ప్రభు త్వ, పేద ప్రజల భూములను కబ్జా చేయాలను కున్న వారిపై కఠిన చర్యలు
- ఫోర్జరీ, దౌర్జన్యం, చీటింగ్ కేసు లలో ప్రజలు నిర్భయంగా పో లీసు వ్యవస్థని సంప్ర దించవ చ్చు
- ఆదిలాబాద్ డీఎస్పీ ఎల్ జీవన్ రెడ్డి




ఆదిలాబాద్ బ్యూరో, సెప్టెంబర్ 30, (ప్రజా జ్యోతి)

భూ అక్రమార్కులపై కఠిన చ ర్యలు తీసుకుంటామని, పేదల భూమి కబ్జా చేసే ప్రయత్నం చే సిన వారిపై అట్రాసిటీ కేసులు న మోదు చేస్తామని, ఇటీవల ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలో పే దల భూమిక ప్రయత్నించిన నిందితుల పై అట్రాసిటీ కేసు నమోదు చేసి అరెస్ట్ చేసి రి మాండ్ కు తరలించినట్లు ఆది లాబాద్ డి ఎస్పి ఎన్ జీవన్ రెడ్డి తెలిపారు.మంగళవారం స్థానిక ఆదిలాబాద్ డిఎస్పి ఎల్. జీవన్ రెడ్డి ఒక పత్రికా ప్ర కటన విడుదల చేస్తూ వివ రా లను వెల్లడించారు. ఆదిలాబా ద్ లో ఎలాంటి ఫోర్జరీలకు,భూ అక్రమాలకు, దౌర్జన్యాలకు పా ల్పడిన వారిపై, ప్రభుత్వ ప్రైవే టు భూములను ఆక్రమించే ప్ర యత్నం చేసే వారి పట్ల చట్ట ప్ర కారం కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.ఆదిలాబాద్ జిల్లా మావల పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకున్న దళి తుల భూ స్వాధీన ప్రయత్నం , ప్రాణహానీ, బెదిరింపులు కేసు లో నిందితుడు ఉష్కం రఘు పతి వయసు: 41 ను పోలీసు లు అరెస్టు చేశారు. నిందితుడి ని 29 సాయంత్రం 5:20 గంట లకు ఆదిలాబాద్ లో అరెస్టు చేయడం జరిగిందని,తదుపరి న్యాయమూర్తి ఆదేశాల మేర కు జ్యూడిషల్ రిమాండ్ కు త ర లించడం జరిగిందని తెలిపా రు.

**కేసు వివరాలు**

ఈ కేసు మావల పోలీస్ స్టేషన్ లో క్రైమ్ నంబర్ 254/2025 గా నమోదు చేశారు.ఫిర్యాదు దారుడు ఎరే నడిపి గంగన్న (వయసు: 53, వృత్తి: రైతు, కు లం: ఎస్సీ, నివాసం: మావల) ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశారు. 2025 జూన్ 5వ తేదీ మధ్యాహ్నం 12 గంట ల సమయంలో మావల గ్రామ శివారులోని వ్యవసాయ భూ మిలో ఈ ఘటన జరిగింది.

**నేర వివరాలు**

బాధితులు ( గంగన్న, ఎరే ల క్ష్మి) అసైన్డ్ పట్టా భూములను ఆరు సంవత్సరాల క్రితం (201 9) రఘుపతి కి తాకట్టు పెట్టి ఒక్కొక్కరికి రూ.18 లక్షలు పొందారు.భూములను తిరిగి సాగు చేసుకోవడానికి, అప్పు తీర్చడానికి వచ్చినప్పుడు నిం దితుడు కొంత మందితో కలిసి అక్కడికి చేరుకొని వారిని ప్రా ణహానీకి గురి చేస్తూ, ట్రాక్టర్ తో తొక్కిస్తానని బెదిరించి, భూములను అక్రమంగా స్వాధీ నం చేసుకునే ప్రయత్నం చేసా డని డిఎస్పీ వివరించారు. న మోదైన సెక్షన్స్ బిఎన్ ఎస్ 20 23 సెక్షన్లు 308(5), 351(2) %తీ/ష% 3(5), ఎస్సీ/ఎస్టీ చట్టం 201 5 సవరణ ప్రకారం: సెక్షన్లు 3(1)(%తీ)(ం)(స్త్ర%), 3(2)(విఏ), 3(2)(%జ%) నిందితుడు రఘుప తిపై ఇప్పటికే మావల పీఎస్ లో రౌడీషీట్ ఉందని,ఇతను పలు కేసులలో నిందితుడుగా ఉన్నట్లు తెలిపారు. బాధితుల కున్యాయం చేయడం, చట్టం– శాంతి భద్రతను కాపాడడం కో సం పోలీసులు కట్టుబడి ఉన్నా రని తెలిపారు. ఈ కార్యక్రమం లో మావల సీఐ కర్ర స్వామి, సి బ్బంది తదితరులు పాల్గొన్నా రు.

## ఆసిఫాబాద్ కొమురం భీమ్ జి ల్లా భాజపాలో భారీ చేరికలు

**కండువాలు కప్పి ఆహ్వానించి ఎంపీ జి నగేష్**

ఆదిలాబాద్ బ్యూరో, సెప్టెంబర్ 30, (ప్రజా జ్యోతి)



ప్రధాని నరేంద్ర మోడీ సుస్థిర పాలన కు ఆకర్షితులై యువ కులు భారతీయ జనతా పార్టీ లో ఆదిలాబాద్ ఎంపీ జీ. నగే ష్ సమక్షంలో భారీగా చేరికలు జరిగాయి. ఈ సందర్భంగా ఎం పీ జి నగేష్ మాట్లాడుతూ ప్ర పంచం భారతదేశం వైపు చూ స్తుందని, అలాంటి పాలనను నరేంద్ర మోడీ అందించి కోట్లా ది భారతీయుల మనసును చురగొన్న నాయకుడని అన్నా రు. రానున్న ఎన్నికలు భాజపా పై చేయి సాధిస్తుందని వారు అన్నారు. ఈ సందర్భంగా రె బ్బేన మండలం కొండపల్లి గ్రా మానికి చెందిన యువకులు బిజెపి లో చేరారు. పార్టీ జిల్లా అధ్యక్షుడు ధోని శ్రీశైలం, భాజ పా సీనియర్ నాయకులు వన్ నేషన్ వన్ ఎలక్షన్ జిల్లా కన్వీ నర్ అరిగెల నాగేశ్వరావు, మా జీ ఎంపీపీ అరిగెల మల్లికార్జు న్, కార్యక్రమంలో భాజపా నా యకులు ప్రసాద్ గౌడ్, దీపక్ రావ్, శ్రీకాంత్, మాటూరి జ యరాజ్, సొల్లు లక్ష్మి, ఆంజ నేయ గాడ్ తదితరులు పాల్గొ న్నారు.

## పాలంబాట ద్వారా రోడ్ల నిర్మా ణానికి 7 .97 కోట్ల నిధులు

ఎమ్మెల్యే పవార్ రామరావ్ పటేల్

ఆదిలాబాద్ బ్యూరో, సెప్టెంబర్ 30, (ప్రజా జ్యోతి)



ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ము ధోల్ నియోజకవర్గంలో ఉపా ధి హామీ పథకం కింద రోడ్ల ని ర్మాణానికి 7 కోట్ల97లక్షల 60 వేల రూపాయల నిధులు మం జూరైనట్లు ఎమ్మెల్యే పవార్ రామారావ్ పటేల్ తెలిపారు. ఈ నిధులతో గ్రామాల్లో పొలా లకు వెళ్లే రోడ్ల నిర్మాణం చేపట్ట నున్నట్లు వెల్లడించారు. మంగ ళవారం ఏర్పాటు చేసిన విలేక రుల సమావేశం లో అయన మాట్లాడారు. రోడ్ల నిర్మాణం చే పడితే రైతులకు ఎంతో ప్రయో జనకరంగా ఉంటుందన్నారు. రోడ్లకు నిధులు మంజూరు చే సినందుకు ప్రభుత్వానికి కృత జ్ఞతలుచెప్పారు. ఈ సమావే శంలో నాయకులు సాంట్లీర మేష్, పండిత్ రావ్, సాయినా థ్, చాకేటిఅశోక్, కాంబ్లెసుభా ష్, తదితరులు ఉన్నారు.

## సమన్వయం తో ముగిసిన శ్రీ మహా పోచమ్మ అమ్మవారి జాతర

సారంగాపూర్ సెప్టెంబర్ 29 (ప్రజాజోతి)



అడేల్లి పోచమ్మ దేవస్థానంలో ప్రతి ఏటా ఆనవాయితీగా నిర్వహించే శ్రీ మహా పోచమ్మ అమ్మవారి గంగానీళ్ల జాతర ఈసారి కూడా రెండు రోజుల పాటు భక్తిశ్రద్ధలతో ఘనంగా జరిగింది. ఏ విధమైన అప్రతికూల సంఘటనలు జరగకుండా జాతర విజయవంతంగా ముగిసినందుకు ఆలయ చైర్మన్ సింగం భోజగౌడ్ ఆనందం వ్యక్తం చేశారు. జాతర విజయవంతానికి సహకరించిన దశర్మకర్త మండలి సభ్యులు, భక్తులు, దాతలు, ప్రజాప్రతినిధులు, గ్రామాభివృద్ధి కమిటీ సభ్యులు, అలాగే పోలీస్, రెవిన్యూ, మత్స్యకార, పంచాయతీ రాజ్, ఆరోగ్య, విద్యుత్ శాఖల సిబ్బందికి ఆలయ నిర్వాహకులు రమేష్ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ప్రింట్ మరియు ఎలక్ట్రానిక్ మీడియా పాత్రికేయుల సహకారం ఉందని తెలిపారు.

## కాంగ్రెస్ పార్టీలో చేరిన బిఎస్పి నాయకుడు మెస్రం జంగు బాపు

**పార్టీ కండువా కప్పి ఆహ్వానిం చిన మాజీ ఎంపీ సోయం బా పురావు రావు, బోథ్ నియోజక వర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ఆడే గజేందర్**



ఆదిలాబాద్ బ్యూరో, సెప్టెంబర్ 30, (ప్రజా జ్యోతి)

బహుజన సమాజ్ పార్టీ సీని యర్ నాయకుడు మెస్రం జం గు బాపు కాంగ్రెస్ తీర్థం పుచ్చు కున్నాడు. మంగళవారం ఆది లాబాద్ జిల్లా కేంద్రంలోని మా జీ ఎంపీ, రాజ్ గోండ్ సేవా స మితి రాష్ట్ర అధ్యక్షులుసోయం బాపురావు క్యాంప్ కార్యాల యంలో సోయం బాపూరావు ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. కాంగ్రెస్ పార్టీలో చేరిన ఈ సిఎస్ పి పార్టీ నుండి బోథ్ ఎమ్మెల్యే, ఎంపీ అభ్యర్థిగా గత ఎన్నిక ల్లో పోటీ చేసిన మెస్రం జంగు బాపు కాంగ్రెస్ పార్టీ లో చేరిన సందర్భంగా ఆయనకి కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి సా ధారణంగా కాంగ్రెస్ పార్టీ లోకి ఆదిలాబాద్ మాజీ ఎంపీ, రాజ్ గోండ్ సేవ్ సమితి రాష్ట్ర అధ్య క్షులు సోయం బాపురావు, బో థ్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ఆడే గజేందర్, ఈ సం దర్భంగా మెస్రం జంగుబాపు మాట్లాడుతూ బోథ్ నియోజ కవర్గ అభివృద్ధి కాంగ్రెస్ పార్టీ తోనే సాధ్యం అని, ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు చూసి కాంగ్రెస్ పార్టీలో చేరు తున్నాని, రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపు కొరకు పాటుపడుతున్నాని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీ సోయం బాపురా వు, బోథ్ నియోజకవర్గ కాంగ్రె స్ పార్టీ ఇంచార్జి ఆడే గజేందర్ మాట్లాడుతూ ఖచ్చితంగా స్థా నిక సంస్థల ఎన్నికల్లో ఆదిలా బాద్ జిల్లాలో కాంగ్రెస్ జెండా ఎగురవేస్తాం అని ఆదిలాబాద్ జిల్లా జెడ్పీ పీఠం కైవసం చేసు కుంటామని తెలిపారు. ఈ కా ర్యక్రమంలో నాయకులు ఆది లాబాద్ జిల్లా గ్రంథాలయ సం స్థ చైర్మన్ మల్లెపూలనర్సయ్య, విచార్ విభాగ్ తెలంగాణ కోఆ ర్డినేటర్ తులా అరుణ్, ఇచ్చో డ మార్కెట్ కమిటీ చేర్మెన్ కు మురం కోటేష్, జలికే పాండు రంగ, లింగ రెడ్డి తదితరులు ఉన్నారు.

## సిరికొండలో వహనాలు తనిఖీ చేసిన పోలీసులు

సిరికొండ, సెప్టెంబర్ 30, (ప్రజా జ్యోతి)




సిరికొండ మండల కేంద్రంలో పోలీసులు వాహనాలు తనిఖీ లు చేశారు. రవాన నిబంధన లను పాటించని వారిపై చర్య లు తీసుకునేందుకు ఈ తనిఖీ చేపట్టినట్లు తెలిపారు. హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలని, హె ల్మెట్ తమ ప్రాణాలకు రక్షణగా ఉంటుందని అన్నారు. నెంబర్ ప్లేట్ లేని బండ్లను దొంగతనం చేసిన వహానాలను గుర్తించా రు. ప్రతి ఒక్కరికి డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్ట్ చేశారు. ఈ కార్యక్ర మంలో ఎస్ఐ రమేష్, కానిస్టే బుల్ భరత్, యోగేష్ లు పా ల్గొన్నారు.

## స్వాలంబన దిశగా అడుగులు వేద్దాం

**-స్వదేశీ వస్తువులతో స్వయం సమృద్ధి**
**-విదేశీ వస్తువులకు వీడుకోలు పలుకుదాం**
**-ఉపాధికి ఊతంగా ఎంతో ఉపయోగం**
**-భవిష్య భారత్ స్వయం సమృద్ధి వైపుగా అడుగులు వేద్దాం**
**-స్వాలంబన దిశగా పయనిద్దాం**

బోథ్, సెప్టెంబర్ 30 (ప్రజా జ్యోతి)



రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘం,సోనాల శాఖ ఆధ్వర్యంలో మంగళవారం సోనాల గ్రామంలో విజయదశమి వేడుకలు స్థానిక రామాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కే.గణేష్ ,వక్తగా జిల్లా ప్రచార ప్రముఖ్ శ్రీనాథ్ హాజరయ్యారు. అనంతరం వారు మాట్లాడుతూ సమాజాన్ని సంఘటితం చేస్తూ దేశాన్ని ఉన్నత స్థానంలో, ఉంచడానికి ఆర్ఎస్ఎస్ పనిచేస్తుందని, దేశం లో ఎలాంటి విపత్కర పరిస్థితులు వచ్చిన ఆర్ఎస్ఎస్ ముందుండి తన సహాయక చర్యలు నిర్వహిస్తుందని, పంచ పరివర్తన సూత్రాలను పాటించాలని,స్వదేశీ స్వావలంబన దిశగా మనందరం అడుగులు వేయాలని,అందరూ సంఘటిత%శీ% గా ఉండాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కండ కార్యవాహ కోస్మెట్ శుద్ధోధన్,జిల్లా ధర్మ జాగరణ ప్రముఖ్ ఉత్తర్వార్ నాగేందర్, స్వయం సేవకులు,గ్రామ ప్రజలు, ఇతర గ్రామాల ప్రజలు,పిల్లలు, యువకులు,పాల్గొన్నారు.

## నిర్మల్ జిల్లా ఆర్టిస్ట్ (పెయింటర్స్) సంగం అధ్యక్షుడిగా గుగ్గిళ్ల రాజేందర్ గౌడ్

ఖానాపూర్ సెప్టెంబర్ 30 (ప్రజా జ్యోతి)



నిర్మల్ జిల్లా ఆర్టిస్ట్ పెయింటర్స్ సంఘం ఎన్నికలు మంగళవారం జరిగాయి దీనికి నూతన అధ్యక్షుడిగా ఖానాపూర్‌కు చెందిన గుగ్గిళ్ల రాజేందర్ గౌడ్ (రాజ్ ఆర్ట్స్) ఎన్నికయ్యారు. నిర్మల్ జిల్లా లో ఆర్టిస్ట్ యూనియన్ జరిగిన ఎన్నికల్లో ఆయన ఘన విజయం సాధించారు.ఈ సందర్భంగా రాజేందర్ గౌడ్ మాట్లాడుతూ ధన్యవాదాలు తెలుపుతూ. జిల్లా వ్యాప్తంగా ఉన్న ప్రతి ఆర్టిస్ట్ సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తాను, ప్రభుత్వ పనులు ప్రతి ఒక్కరికి సమానంగా అందేలా చూడటం లక్ష్యంగా భావిస్తామని తెలిపారు.సంఘం అభ్యున్నతి కోసం ఎల్లప్పుడూ కళాకారుల తొ కలిసికట్టుగా ముందుకు సాగితే జిల్లా యూనియన్ మరింత బలపడుతుందనిఅన్నారు ఎన్నికల్లో సహకరించిన సహచర కళాకారులు, మిత్రులు, శ్రేయోభిలాషులకు పేరుపేరునా ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో సీనియర్ ఆర్టిస్టులు పులి శ్రీనివాస్ (శ్రీను ఆర్ట్స్), అమర్ ఆర్ట్స్, సత్య కళా (కడెం), సాయిరాజ్ ఆర్ట్స్, సురి ఆర్ట్స్, గంగాధర్ ఆర్ట్స్, రమేష్ ఆర్ట్స్, దేవి ఆర్ట్స్, రాజేందర్ ఆర్ట్స్, చెర్రీ ఆర్ట్స్, రాము ఆర్ట్స్, రాజ్‌కుమార్ ఆర్ట్స్, సుధా ఆర్ట్స్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రైవేట్ ఆస్పత్రిలో వైద్యం వికటించి 18 నెలల బాలుడు మృతి

**ఆసుపత్రి ముందు బాధితుల ఆందోళన రంగంలోకి పోలీసులు**



ఖానాపూర్ సెప్టెంబర్ 30 (ప్రజా జ్యోతి )

నిర్మల్ జిల్లా ఖానాపూర్ పట్టణ కేంద్రంలో ని మెడికేర్ ప్రైవేట్ హాస్పిటల్ లో నిర్లక్ష్య వైద్యం వికటించి పట్టణంలోని విద్యానగర్ కు చెందిన 18 నెలల బాలుడి మృతి చెందడంతో బాధితులు ఆస్పత్రి ముందు మంగళవారం తీవ్ర ఆందోళన కార్యక్రమాలు చేపట్టారు విషయం తెలుసుకున్న పోలీసులు రంగంలోకి దిగి ఆస్పత్రి సిబ్బంది బాధితుల ఆందోళనల్ని విరమించేందుకు నాన యాతన పడాల్సిన పరిస్థితి ఏర్పడింది నాలుగు రోజుల క్రితం అనారోగ్యంతో ఉన్న బాలుడు 18నెలల ఆయన్స్ చికిత్స నిమిత్తం ఆస్పత్రిలో చేర్చారు బాలుడికి చేతినరనికి సెలాన్ పెట్టడంతో తీవ్రంగా వాపు వచ్చి నల్లగా మారడంతో వెంటనే నిర్మల్ లొ మరో ఆసుపత్రికి తీసుకుపోవాలని రిఫర్ చేయడంతో బాలుని బంధువులు నిర్మల్ వెళ్లి అక్కడ డాక్టర్ను సంప్రదించగా ఇన్ఫెక్షన్తో ఆరోగ్య పరిస్థితి విషమించిందని హైదరాబాద్ పోవాలని చెప్పడంతో తీసుకెళ్తుండగా మార్గమధ్యలో బాలుడు మృతి చెందాడని అన్నారు నిర్లక్ష్యంగా వైద్యం చేసి బాలునిమృతికి కారణమైన ఖానాపూర్ పట్టణ కేర్ ఆస్పత్రి యజమాన్యమే బాధ్యత వహించాలని ఆందోళన చేస్తున్నామని తెలిపారు బాలుడు పై తెలిసి తేలని నిర్లక్ష్య డాక్టర్ల వైద్యం వల్లే చనిపోయారని పోలీసులకు అక్కడ గుమ్మి కూడిన ప్రజలకు తెలుపుతూ ఆసుపత్రి యజమాన్యాన్ని నిలదీశారు ఆందోళనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఖానాపూర్ ఎస్సై రాహుల్ గైక్వాడ్ తెలిపారు

## స్థానిక సంస్థల ఎన్నికలు పగడ్బందీగా నిర్వహించాలి

**జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ వెల్లడి**




నిర్మల్ సెప్టెంబర్ 30( జిల్లా ప్రతినిధి )

జిల్లాల్లో ఎన్నికల ప్రవర్తన నియమావళిని పకడ్బందీగా అమలు చేయాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అధికారులను ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో జిల్లా పరిషత్, గ్రామ పంచాయతీ ఎన్నికల ప్రవర్తన నియమావళి అమలు, ఎన్నికల నిర్వహణకు అంశాలపై అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలో స్థానిక సంస్థల ఎన్నికలను పకడ్బందీగా నిర్వహించాలని తెలిపారు. ఎన్నికల ప్రవర్తన నియమావళి పకడ్బందీగా అమలయ్యేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. ప్రతీ అధికారి ఎలక్షన్ కోడ్ తప్పనిసరిగా పాటించాలని పేర్కొన్నారు. ఎన్నిలక కోడ్ అమలులో ఉన్నందున గ్రామాల్లో ఎటువంటి రాజకీయ ఫ్లెక్సీలు, వాల్ పెయింటింగ్స్ ఉండకూడదని అన్నారు. రాజకీయ పార్టీల కార్యక్రమాలకు అధికారుల అనుమతి తప్పనిసరి అని స్పష్టం చేశారు. అభ్యర్థుల ఎన్నికల వ్యయానికి సంబంధించిన వివరాలను అధికారులు పర్యవేక్షించాలని చెప్పారు. అంతర్రాష్ట్ర సరిహద్దుల వద్ద ఇప్పటికే చెక్ పోస్టులు ఏర్పాటు చేశామని, అధికారులు ఎప్పటికప్పుడు చెక్ పోస్టులను తనికి చేస్తూ ఉండాలని చెప్పారు. ఎన్నికల ప్రక్రియ సజావుగా జరిగేందుకు ఎఫ్ఎస్టి, వీఎస్టి, ఎస్ఎస్టీ బృందాలు నిరంతరం అప్రమత్తంగా ఉండాలని వివరించారు. రూట్ అధికారులు పోలింగ్ కేంద్రాలకు ముందుగానే వెళ్లి, ఆయా మార్గాల్లో ఏవైనా ఇబ్బందులు ఉన్నాయేమో చూడాలన్నారు. అన్ని పోలింగ్ కేంద్రాల్లో ఓటర్లకు ఇబ్బందులు కలుగకుండా మౌలిక వసతులు కల్పించాలని చెప్పారు. ఎన్నికల విధులు నిర్వహించే అధికారులకు విస్తృత శిక్షణా కార్యక్రమాలు నిర్వహించాలని తెలిపారు.

ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్, ఆర్డీవో రత్నకళ్యాణి, జెడ్పీ సీఈవో గోవింద్, డిపిఓ శ్రీనివాస్, సిపిఓ జీవరత్నం, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## ఒడిశా రాష్ట్ర చెండిపాడా ఎమ్మెల్యే ఆగస్టీ బెహెరా కలిసిన సింగరేణి సంస్థ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ వెంకన్న జాదవ్

మంచిర్యాల ,30,సెప్టెంబర్ (ప్రజాజ్యోతి)



సింగరేణి సంస్థ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ (కోల్ మూమెంట్) అండ్ చీఫ్ విజిలెన్స్ ఆఫీసర్ బి. వెంకన్న జాదవ్, ఐఆర్టిఎస్ మంగళవారం నేడు ఒడిశా రాష్ట్రం చెండిపాడా నియోజకవర్గ ఎమ్మెల్యే ఆగస్టీ బెహెరాను మర్యాదపూర్వకంగా కలిసి సమావేశమయ్యారు. ఈ సమావేశంలో జీఎం నైనీ డి. బైద్య , ఇతర అధికారులు కూడా పాల్గొన్నారు. ఈ సమావేశంలో నైనీ గని నుంచి సమీప రైల్వే గూడ్స్ షెడ్ వరకు రోడ్డు మార్గం ద్వారా బొగ్గు రవాణా పునఃప్రారంభం అంశంపై ప్రధానంగా చర్చ జరిగింది. స్థానిక గ్రామస్తులు, రవాణా సంఘాల సహకారంతో, ఎమ్మెల్యే ప్రేరణ, మార్గనిర్దేశంతో రవాణా కార్యక్రమాలు తిరిగి ప్రారంభమయ్యేలా కృషి చేయాలని వెంకన్న జాదవ్ సూచించారు. రాబోయే రోజుల్లో ట్రక్కుల రాకపోకలను గణనీయంగా పెంచి, రోజుకు కనీసం 15,000 – 20,000 టన్నుల బొగ్గు రవాణా జరిగేలా చర్యలు తీసుకుంటే విద్యుత్ ఉత్పత్తి సంస్థల (జెన్కోస్) బొగ్గు అవసరాలు సమర్థవంతంగా తీర్చవచ్చని ఆయన వివరించారు. చర్చలో భాగంగా, గ్రామ రహదారి విస్తరణ, జర్పడ్డా గూడ్స్ షెడ్ బైపాస్ రోడ్ ప్రాజెక్టు అంశాలను ప్రస్తావించారు. ఈ ప్రాజెక్టుల కోసం అవసరమైన నిధులను సింగరేణి సంస్థ ఇప్పటికే ఒడిశా ప్రభుత్వ ఖాతాలో జమచేసిన విషయాన్ని ఈ సందర్భంగా తెలిపారు . అయితే, పనులు త్వరితగతిన ప్రారంభమయ్యేలా రాష్ట్ర పబ్లిక్ వర్క్స్ డిపార్ట్‌మెంట్‌తో ఎమ్మెల్యే అనుసంధానం చేసి చర్యలు తీసుకోవాలని వెంకన్న జాదవ్ విజ్ఞప్తి చేశారు.

## దసరా నవరాత్రి వేడుకల్లో పాల్గొన్న టీపీసీసీ ఉపాధ్యక్షురాలు ఆత్రం సుగుణ క్క



ఆదిలాబాద్ బ్యూరో, సెప్టెంబర్ 30, (ప్రజా జ్యోతి)

దసరా నవరాత్రి వేడుకల్లో భా గంగా గుడిహత్నూర్ మండలం కొల్హారి గ్రామంలో ఏర్పాటు చే సిన శారదా దేవి అమ్మవారి మండపంలో టీపీసీసీ ఉపాధ్య క్షురాలు, ఆదిలాబాద్ పార్లమెం ట్ ఇంచార్జ్ ఆత్రం సుగుణ క్క అమ్మవారిని దర్శించు కున్నా రు. ఈ సంద ర్భంగా ప్రత్యేక పూజలు చేశారు.అనంతరం గ్రామ మహిళలతో కలిసి సాం ప్రదాయబద్ధంగా దాండియా ఆడుతూ, బతుకమ్మ పాటల కు నృత్యాలు చేశారు. ఈ సం దర్భంగా సుగుణక్క మాట్లాడు తూ దసరా నవరాత్రి ఉత్సవా లు మనకు అమ్మవారి శక్తిని గు ర్తిచేస్తాయి అని, మంచి మీద చెడు ఎల్లప్పుడూ ఓడి పోతుం దనే సందేశాన్ని ఇస్తాయని పే ర్కొన్నారు. మహిళల ఐక్యత, శక్తి సమాజ అభివృద్ధికి పునా ది అని అన్నారు. బతుకమ్మ, దసరా పండుగలు మన సం స్కృతి, సంప్రదాయాలకు ప్రతీ కలు అని, వీటిని ఘనంగా జ రుపుకోవడం మన అందరి బా ధ్యత అన్నారు. ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ పార్టీ మండల అ ధ్యక్షుడు కరుణాకర్, నాయకు లు గణేష్ గౌడ్, ఏక్ నాథ్ పాటి ల్, రామ్ కిషన్,కాగ్న రాందాస్ ముండే, శివాజీ కేంద్రే, సుగుణ క్క సోషల్ మీడియా కోఆర్డినే టర్ సంతోష్ జాదవ్ తదితరు లు పాల్గొన్నారు.

## రావణ సంహారం కార్యక్రమం ఏర్పాట్లను పరిశీలించిన ఎంపీ జి. నగేష్



ఆదిలాబాద్ బ్యూరో, సెప్టెంబర్ 30, (ప్రజా జ్యోతి)

ఆదిలాబాద్ పార్లమెంట్ సభ్యు లు గోడం నగేష్ మంగళ వారం యేట దసరా సందర్భంగా నిర్వ హించే రావణ దహన కార్యక్ర మం ఆదిలాబాద్ లోని దస్నా పూర్ లో ఏర్పాట్లను పరిశీలిం చారు. ఎంపీ తో ఉత్సవ సమి తి నాయకులు, కార్యకర్తలు సి నియర్ నాయకులు, కనపర్తి చంద్రకాంత్ తదితరులు పాల్గొ న్నారు.

## ఆదిలాబాద్‌లో దసరా ఉత్స వాలకు ఏర్పాట్లు పూర్తి ఎమ్మెల్యే పాయల శంకర్



ఆదిలాబాద్ బ్యూరో, సెప్టెంబర్ 30, (ప్రజా జ్యోతి)

అనాదిగా వస్తున్న దసరా ఉ త్సవాలను ఈ ఏడాది సైతం ఘనంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేపడుతున్నా మని ఎమ్మెల్యే పాయల్ శంకర్ అన్నారు.హిందూ నమాజ్ ఉ త్సవ్ సమితి ఆధ్వర్యంలో ఆ దిలాబాద్ లోని దసరా మైదా నంలో నిర్వహించనున్న దసరా ఉత్సవాలకు మఠాధిపతి యో గానంద్ సరస్వతి తో కలిసి మంగళవారం భూమి పూజ చేశారు. చెడుపై విజయం సా ధించినందుకు జరుపుకునే ఈ గొప్ప పండుగ దసరా అని అ న్నారు. ఉత్సవాలకు ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొనాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉ త్సవ సమితి అధ్యక్షులు హను మాన్లు,నాయకులు రాళ్ల బండి మహేందర్, బిజెపి నాయకులు భరత్ కృష్ణ యాదవ్, జ్యోతి రె డ్డి, సూర్య కిరణ్, దాము, రాకే ష్ పాల్గొన్నారు.

## సద్దుల బతుకమ్మ సంబరాలలో మంచిర్యాల మాజీ ఎమ్మెల్యే దివాకర్ రావు

మంచిర్యాల ,30,సెప్టెంబర్ (ప్రజాజ్యోతి)



మంచిర్యాల జిల్లా కేంద్రంలోని రెడ్డి కాలనీలో సద్దుల బతుకమ్మ సందర్భంగా, బతుకమ్మ సంబరాలలో మంచిర్యాల మాజీ ఎమ్మెల్యే నడిపె దివాకర్ రావు పల్గొన్నారు .ఆడుతున్న ఆడపడుచులకు సద్దుల బతుకమ్మ శుభాకాంక్షలు తెలిపారు .అలాగే మంచిర్యాల జిల్లా కేంద్రంలోని హైటెక్ సిటీ కాలనీలో సద్దుల బతుకమ్మ సంబరాల్లో కూడా పాల్గొన్నారు .ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు నడిపెల్లి విజిత్ కుమార్ ,ఇతరులు పాల్గొన్నారు .

## తెలంగాణకు అమృత్ భారత్ రైలు



మంచిర్యాల ,30,సెప్టెంబర్ (ప్రజాజ్యోతి)

తెలంగాణలో కూడా అమృత్ భారత్ రైల్ పరుగులు ప్రారంభం అయ్యాయి . మధ్యతరగతి ,సామాన్య ప్రయాణికులకు మరింత మెరుగైన ప్రయాణ అనుభూతిని అందజేయాలనే లక్ష్యంతో మోడీ ప్రభుత్వం ప్రారంభించిన అమృత్ భారత్ ఎక్స ప్రెస్ రైలు తెలంగాణలో త్వరలో ప్రారంభం అయింది . తెలంగాణ రాష్ట్రానికి తొలి అమృత భారత్ ఎక్స్ ప్రెస్ ప్రయాణికులకు సహకారంగా మారనున్నది. బీహార్ లోని ముజఫర్ పూర్ నుంచి చర్లపల్లి కి వచ్చే ఈ ట్రైన్ నెంబర్ 15293/15294 ను సోమవారం రైల్వే శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ ప్రారంభించారు. ముజాఫర్ పూర్ లో ఉదయం 11 గంటలకు ఈ రైలు ఉదయం 11 గంటలకు ఈ రైలు బయలుదేరింది. చర్లపల్లి రైల్వే స్టేషన్ కు మంగళవారం రాత్రి 9 గంటలకు చేరుకుంటుంది. ఈ రైలులో కేవలం స్లీపర్ క్లాస్, జనరల్ కోచ్ లు మాత్రమే ఉంటాయి. ఇందులో ఏసీ బోగీలో ఉండవు . కేవలం ఈ రైలు ముఖ్యంగా పేదలు, సాధారణ ప్రయాణీకులను దృష్టిలో పెట్టుకుని రూపొందించారు. ఇక ఒకసారి ఈ రైలు ఏ ఏ స్టేషన్లో ఆగుతుందో వివరాలను ప్రకారం చూస్తే, తెలంగాణలో ఈ రైలు ముఖ్యమైన స్టేషన్ లు అనగా సిర్పూర్ కాగజ్నగర్, బెల్లంపల్లి, రామగుండం,పెద్దపల్లి, కాజీపేట స్టేషన్ ల లో ఈ రైలు ప్రయాణికులకు అందుబాటులో ఉంటుంది. ఈ కొత్త రైలు సేవలు బీహార్ తో పాటు ఉత్తర భారతదేశంలోని ఇతర ప్రాంతాలకు అలాగే తెలంగాణ నుంచి ప్రయాణించే వారికి చౌకైన, మెరుగైన సేవలు అందుబాటులోకి వచ్చాయి.

## సింగరేణి కాంట్రాక్ట్ కార్మికులకు తక్షణమే ఇన్సెంటివ్ చెల్లించాలి



మంచిర్యాల ,30,సెప్టెంబర్ (ప్రజాజ్యోతి)

ఇన్సెంటివ్ చెల్లింపులో ఏర్పడిన ప్రతిష్టంబనను యాజమాన్యం పరిష్కరించి సింగరేణి కాంట్రాక్ట్ కార్మికులకు తక్షణమే ఇన్సెంటివ్ చెల్లించాలని ఏఐటీయూసీ బెల్లంపల్లి రీజియన్ ప్రెసిడెంట్ బోగే ఉపేందర్, సింగరేణి కాంట్రాక్టు వర్కర్స్ యూనియన్ బ్రాంచ్ వర్కింగ్ ప్రెసిడెంట్ రాయుళ్ల నరసయ్య లు మంగళవారం డిమాండ్ చేశారు. సింగరేణి అన్ని విభాగాల కాంట్రాక్ట్ కార్మికులకు తక్షణమే ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం ,సింగరేణి యాజమాన్యం ప్రకటించిన 5 వేల 500 దసరా ఇన్సెంటివ్ ను తక్షణమే చెల్లించాలని, ఇన్సెంటివ్ చెల్లింపులో ఏర్పడిన సమస్యను యాజమాన్యం పరిష్కరించాలన్నారు. సింగరేణి యాజమాన్యం పర్మనెంట్,కాంట్రాక్టు కార్మికులను విభజించి పాలించడం సరైనది కాదని, ఒకే కుటుంబం,ఒకే లక్ష్యం, ఒకే గమ్యం అని చెప్పి యాజమాన్యం ఆచరణలో మాత్రం కాంట్రాక్టు పర్మనెంట్ అంటూ అని విభజించి పాలించడం కరెక్ట్ కాదన్నారు. సింగరేణిలో పర్మనెంట్ కార్మికులకు లాభాల వాటా సోమవారం నాడు యాజమాన్యం చెల్లించినదని అదే రోజు కాంట్రాక్ట్ కార్మికులకు కూడా చెల్లించాల్సి ఉన్నదని, కానీ నేటి వరకు కాంట్రాక్టర్ల ఖాతాలలో దసరా ఇన్సెంటివ్ జమ కాలేదని అన్నారు. సింగరేణి యాజమాన్యం నిర్లక్ష్యం కారణంగా కాంట్రాక్టు కార్మికులు, వారి కుటుంబ సభ్యులు పండుగ పూట పస్తులు ఉండవలసిన పరిస్థితి వచ్చిందని, ఇప్పటికైనా యాజమాన్యం రేపటిలోగా కాంట్రాక్టు కార్మికుల ఖాతాల్లో డబ్బులను వేయకుంటే జీఎం కార్యాలయాన్ని పెద్ద ఎత్తున ముట్టడిస్తామన్నారు. సింగరేణి కాంట్రాక్టర్లు ఇన్సెంటివ్ చెల్లింపులో ఏర్పడిన, లేవనెత్తిన సమస్యలను యాజమాన్యం పరిష్కరించాలని, తక్షణమే కాంట్రాక్ట్ కార్మికులకు దసరా ఇన్సెంటివ్ చెల్లింపుకు చర్యలు తీసుకోవాలన్నారు ..ఈ సమావేశంలో కార్మిక సంఘాల నాయకులు సాగర్ గౌడ్, నంది శేఖర్లు పాల్గొన్నారు.

## సద్దుల బతుకమ్మ వేడుకల్లో పాల్గొన్న సమాచార హక్కు రక్షణ చట్టం- 2005 జిల్లా అధ్యక్షులు మొహమ్మద్ కబీర్ అహ్మద్

సిర్పూర్ (టి): సెప్టెంబర్ 30, ప్రజా జ్యోతి న్యూస్: ప్రతినిధి కబీర్ అహ్మద్:బి



కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా సిర్పూర్ (టి)మండల కేంద్రంలోని సిమ్లానగర్ కాలనీలో కాంతమ్మ ఆధ్వ ర్యంలో నిర్వహించిన సద్దు ల బతుకమ్మ వేడుకల్లో పాల్గొన్న సమాచార హక్కు రక్షణ చట్టం,బి2005 కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా అధ్యక్షులు మొహ మ్మద్ కబీర్ అహ్మద్ తన స్నేహితులైన డోంగ్రి రవీం దర్,అబ్దుల్ పజిల్ లతో కలిసి పాల్గొన్నారు.అనం తరం కబీర్ అహ్మద్ మాట్లా డుతూ! షిమ్లానగర్ కు చెందిన కాంతమ్మ అనే వృద్ధురాలు తన కాలనీలో ఈ సంవత్సరమే తన సొం త ఖర్చులతో మొట్ట మొద ట ఏర్పాటు చేసిన బతు కమ్మ వేడుకలో భాగంగా బతుకమ్మ పండగను పురస్కరించుకొని కుటుంబ సభ్యులు కాలనీ మహిళలతో కలిసి షిమ్లా నగర్లో బతుకమ్మను ఏర్పా టు చేశారు.ఈ బతుకమ్మ పండుగను పురస్కరించు కొని తన కోడలు,బిడ్డలు మనుమరాలు కాలనీలోని మహిళలతో కలిసి సద్దుల బతుకమ్మ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సద్దుల బతుకమ్మకు కాంతమ్మ ఆహ్వానాన్ని మన్నించి సద్దుల బతుక మ్మ వేడుకల్లో స్నేహితుల తో కలిసి పాల్గొన్నామని కబీర్ అహ్మద్ తెలియ జేశారు.ఈ తొమ్మిది రోజుల నిర్వహించిన బతుకమ్మ వేడుకల్లో తొలిరోజు ఎంగి లిపూల బతుకమ్మ నుండి సద్దుల బతుకమ్మ వరకు రకరకాల పూలతో తన కుటుంబ సభ్యులతో కలిసి పేర్చిన బతుకమ్మను అత్యంత భక్తిశ్రద్ధలతో పూజించి పాత పద్ధతి సాం ప్రదాయం ప్రకారం భక్తి గీతాలతో రాత్రంతా ఆడు తూ సద్దుల బతుకమ్మ వేడుకలను ఘనంగా నిర్వ హించారు.కాలనీ వాసుల తోపాటు తన కుటుంబ సభ్యులతో కలిసి అత్యంత భక్తి శ్రద్ధలతో సద్దుల బతు కమ్మ వేడుకలను ఘనంగా నిర్వహించిన కమ్మరి కాంతమ్మ,ఈ కార్యక్రమం లో కాలనీవాసులు,తది తరులు పాల్గొన్నారు.

## రాజ్ కుమార్ దంపతులను సన్మానించిన కమిషనర్ రాజలింగు

మందమర్రి , సెప్టెంబర్ 30(ప్రజాజ్యోతి):



మందమర్రి పురపాలక కార్యాలయంలో జూనియర్ అసిస్టెంట్ గా విధులు నిర్వర్తిస్తున్న రాజ్ కుమార్ ఉద్యోగ విరమణ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ తుంగపిండి రాజలింగు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా కమిషనర్ రాజలింగు మాట్లాడుతు విధి నిర్వహణలో రాజ్ కుమార్ విధేయత నిజాయితి అంకితభావంతో అందించిన సేవలు మరువలేనివి అన్నారు. కార్యాలయంలో ఎంతపని వత్తిడి ఉన్న విధి నిర్వహణలో వెనుకడుగు వేయలేదని అభినందిస్తూ ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పి కృష్ణ ప్రసాద్, టి. రాజేశ్వరి, బి. శ్రీనివాస్, వసంత, విమల రాణి, వినయ్ శామ్యూల్, కుమార్ స్వామి ఇతర ఉద్యోగులు పాల్గొన్నారు..

## బహుమతులు అందజేసిన జిఎం రాధాకృష్ణ



మందమర్రి, సెప్టెంబర్ 30(ప్రజాజ్యోతి):

మందమర్రి ఏరియాలో సోమవారం రాత్రి బతుకమ్మ సంబరాలు ఘనంగా జరిగాయి. సింగరేణి హై స్కూల్ గ్రౌండ్, ఇల్లందు క్లబ్ లలో సింగరేణి యాజమాన్యం అధ్వర్యంలో నిర్వహించిన సద్దుల బతుకమ్మ వేడుకలను ఏరియా జనరల్ మేనేజర్ ఎన్.రాధాకృష్ణ ప్రారంభించారు. సద్దుల బతుకమ్మ వేడుకలలో మహిళలు బతుకమ్మలను అమ్మవారి ప్రతిమలతో చూడముచ్చటగా అలంకరించుకొని పెద్ద సంఖ్యలో వేడుకలలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిఎం రాధాక్రిష్ణ మాట్లాడుతు బతుకమ్మలను అలంకరించుకొని వచ్చిన మహిళల అందరికీ సద్దుల బతుకమ్మ శు భాకాంక్షలు తెలియజేస్తూ సింగరేణి యాజమాన్యం నిర్వహిస్తున్న సద్దుల బతుకమ్మ కార్యక్రమానికి వచ్చిన మహిళలందరికీ ప్రత్యేక అభినందనలు తెలిపారు. అమ్మవారి ఆశీస్సులు అందరికి కలగాలని అన్నారు. అనంతరం అందంగా అలంకరించుకొని వచ్చిన ఉత్తమ బతుకమ్మలను ఎంపిక చేసి మహిళలకు బహుమతులను అందజేశారు. ఈ%వ% కార్యక్రమంలో ఎస్.ఓ.టు జిఎం విజయ ప్రసాద్, పర్సనల్ మేనేజర్ ఎస్. శ్యాంసుందర్, వీటీసీ మేనేజర్ శంకర్, రామకృష్ణాపూర్ ఏరియా హాస్పిటల్ డిప్యూటీ సీఎమ్ఓ డాక్టర్ మధు కుమార్, ఎన్విరాన్మెంటల్ అధికారి వెంకట్ రెడ్డి, సలేంద్ర సత్యనారాయణ, సుదర్శన్, రమణ, ప్రజలు పాల్గొన్నారు.

## పట్టణ యువకులు పెద్ద ఎత్తున భాజపాలో చేరిక - కండువా కప్పి భాజపాలోకి ఆహ్వానించిన సిర్పూర్ శాసన సభ్యులు డా.పాల్వాయి హరీష్ బాబు

కాగజ్ నగర్



పట్టణంలోని ఎమ్మెల్యే గారి నివాసంలో ఈ రోజు పెర్క ప్రశాంత్ ఆధ్వర్యంలో సంఘం బస్తీ, సుభాష్ కాలనీకి చెందిన పలు పార్టీల యువత పెద్ద ఎత్తున భాజపాలో చేరారు. వీరికి సిర్పూర్ శాసన సభ్యులు డా.పాల్వాయి హరీష్ బాబు భారతీయ జనతా పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో యువకులు ముందుండి కలిసికట్టుగా పార్టీ అభ్యర్థుల గెలుపు కోసం కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిర్పూర్ అసెంబ్లీ కన్వీనర్ గొల్లపల్లి వీరభద్ర చారి, అరుణ్ లోయ, సాయి, అనిల్ తదితరులు పాల్గొన్నారు.

## డొడ్డీగూడ లో కన్నుల పండుగగా సద్దుల బతుకమ్మ ఘనంగా

వాంకిడి ,సెప్టెంబర్ 30(ప్రజాజ్యోతి)





డొడ్డీగూడ,ఎనగొంది,కొలంగూడ గ్రామాల వాడ,వాడ లో సోమవారం రాత్రి జరిగిన సద్దుల బతుకమ్మ వేడుకలు కన్నుల పండుగగా జరిగాయి. చీకటి పడ్డ తర్వాత మొదలు పెట్టి తెల్ల వారు సద్దుల బతుకమ్మను ఆడారు . హనుమంమందిరం లోని డొడ్డీగూడ కొలంగూడ వాడ , ఎనగొంది గ్రామం బతుకమ్మ పాటలు పాడుతూ సంతోషంగా గడిపారు .ఉదయం నుంచే తంగేడు పూవు ,బంతి పూలు, కట్ల పూలు , చామంతి పూలు,సీతమ జడలు లాంటి రక రకాల తీరొక్క పూలతో బతుకమ్మలను పేర్చి పూలతో పెద్ద ,చిన్న బతుకమ్మలు పేర్చారు . మహిళలు,యువతులు,చిన్నారులు నూతన వస్త్రాలను ధరించి పసుపుతో గౌరమ్మను చేసుకుని మొక్కుకుని బతుకమ్మలను ఒక చోట పెట్టి వాటి చుట్టూరా తిరుగుతూ పాటలు,పాడారు ,కోలాటం ఆడారు . చోట్ల డి.జే లు ఏర్పాటు చేయడం తో ఇతర పాటలకు కూడా నృత్యాలు చేసి ఆనందించారు . బతుకమ్మ బతుకమ్మ ఉయ్యాలో అంటూ బతుకమ్మ పాటలు పాడుతూ ఆడారు.ఎంగిలి బతుకమ్మ తో సోమవారం ప్రారంభమైన బతుకమ్మ మంగళవారం రోజు ఉదయం సద్దుల బతుకమ్మతో ముగిసింది. అనంతరం చిట్లీవాగు వద్దకు వెళ్లి బంగారు బతుకమ్మ పోయిరావమ్మా..మళ్లీరావమ్మా అని పాటలు పడుతూ నదిలో వదలి ఇళ్ళకు తిరిగి వచ్చారు . చిట్లి వాగు ప్రవహిస్తున్న, బతుకమ్మలను నీటిలో మహిళలు అక్కడ మంది కూడా ఏర్పాటు చేశారు . చిట్లీవాగు సదూల బతుకమ్మలను వదలి పెట్టారు .

## పదవీ విరమణ పొందిన తర్వాత శేష జీవితాన్ని కుటుంబ సభ్యులతో కలిసి ఆనందంగా గడపాలి

**అడిషనల్ డిసిపి అడ్మిన్ శ్రీనివాస్**



మంచిర్యాల ,30,సెప్టెంబర్ (ప్రజాజ్యోతి)

పోలీస్ శాఖ నందు సుదీర్ఘ కాలం పాటు విధులు నిర్వర్తించి పదవీ విరమణ పొందిన తర్వాత తమ శేష జీవితాన్ని కుటుంబ సభ్యులతో కలిసి ఆనందం గా గడపాలని అడిషనల్ డిసిపి అడ్మిన్ శ్రీనివాస్ సూచించారు . పోలీస్ శాఖ నందు సుదీర్ఘ కాలం పాటు విధులు నిర్వర్తించి పదవీ విరమణ పొందిన పోలీసు అధికారులను మంగళవారం రామగుండం పోలీస్ కమీషనర్ కార్యాలయం లో ఏర్పాటు చేసిన పదవీ విరమణ కార్యక్రమంలో అడిషనల్ డిసిపి అడ్మిన్ శ్రీనివాస్ పాల్గొని పదవీ విరమణ పొందుతున్న నలుగురు పోలీసు అధికారులు, కుటుంబ సభ్యులతో కలిసి శాలువా, పూలమాలతో సత్కరించి జ్ఞాపిక అందచేసి శు భాకాంక్షలు తెలియజేశారు. పదవీ విరమణ పొందిన ఆర్ శ్రీహరి ఆర్ ఎస్ ఐ, బి భాస్కర్ ఏ ఎస్ ఐ, కె. రమేష్ ఏ ఆర్ ఎస్ ఐ, సిహెచ్. లక్ష్మయ్య హెడ్ కానిస్టేబుళ్లు, కానిస్టేబుల్ గా ఎంపికై అంచలంచలుగా పదోన్నతి పొంది కుటుంబ సభ్యుల సహకారంతో ఎటువంటి అనారోగ్య సమస్యలు లేకుండా సంఘవిద్రవశక్తులతో పోరాడి యాంటి ఎక్స్ట్రీమిస్ట్ ఆపరేషన్ నందు విధులను నిర్వర్తించి, ప్రస్తుత పోలీసు వ్యవస్థ ప్రశాంతంగా కొనసాగడానికి కీలకపాత్రను పోషించి విజయవంతంగా పదవి విరమణ పొందారు . ఈ సందర్భంగా అడిషనల్ డిసిపి అడ్మిన్ మాట్లాడుతూ, గతంలో పోలీసు వ్యవస్థ అత్యంత క్లిష్ట పరిస్థితుల నందు సంఘవిద్రోహశక్తులతో పోరాడి కీలకంగా విధులను నిర్వర్తించి ప్రస్తుతం పోలీసు వ్యవస్థ ప్రశాంతంగా ఉండడానికి గల కారణమైన అధికారులకు, సిబ్బందికి కృతజ్ఞతలు తెలిపారు. సుదీర్ఘ కాలం పాటు పోలీసు వ్యవస్థను సేవలందించి పదవీ విరమణ పొందుతున్నందుకు ప్రతి ఒక్కరికి శుభాకాంక్షలన్నారు . ప్రజలను పోలీసులు సక్రమంగా విధులను నిర్వర్తించడానికి కుటుంబ సభ్యుల ప్రోత్సాహం ఎంతగానో ఉంటుందని వారి తోడ్పాటు వల్లనే విధులను నిర్వర్తించి ఉన్నత స్థానాలకు ఎదగగలరని , తమ ఆరోగ్యాల పట్ల తగు జాగ్రత్తలను తీసుకోవాలని కోరారు. ఎటువంటి అవసరం ఉన్న కమీషనరేట్ పోలీసు వ్యవస్థ ఎల్లవేళలా అందుబాటులో ఉంటుందని హామీ ఇచ్చారు. పదవి విరమణ పొందిన అధికారులను ప్రభుత్వ వాహనంలో ఇంటి వరకు సాగనంపడం జరిగింది. ఈ కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ శ్రీనివాస్, ఏఓ శ్రీనివాస్ , ఐటీ కోర్ ఇన్స్పెక్టర్ చంద్రశేఖర్ గౌడ్, రిజర్వ్ ఇన్స్పెక్టర్ లు దామోదర్, శ్రీనివాస్, వామన మూర్తి, మల్లేషం, సూపరింటెండెంట్ లు ఇంద్ర సేనా రెడ్డి, సందీప్, సిసి హరీష్, రామగుండం పోలీస్ కమీషనరేట్ పోలీస్ అధికారుల సంఘం అధ్యక్షులు బోర్లా కుంట పోచలింగం, స్వామి, పదవి విరమణ అధికారుల కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## అక్టోబర్ 5, 6 తేదీల్లో జరిగే శ్రామిక మహిళ సమన్వయ కమిటీ రాష్ట్ర కన్వెన్షన్ జయప్రదం చేయండి



కౌటాల 30 సెప్టెంబర్ ( ప్రజా జ్యోతి)

ఈరోజు కౌటాల మండల కేంద్రంలో తెలంగాణ శ్రామిక మహిళా సమన్వయ కమిటీ రాష్ట్ర కన్వెన్షన్ పోస్టర్లు విడుదల చేయడం జరిగింది. మోర్లే. నగేష్ ఆధ్వర్యంలో పోస్టర్లు ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా సిఐటియు మండల కన్వీనర్ నగేష్ మాట్లాడుతూ మొదటిసారిగా మన కొమురంభీం ఆసిఫాబాద్ జిల్లా. కాగజ్ నగర్ పట్టణంలో వినయ్ గార్డెన్స్ నందు అక్టోబర్ 5, 6 తేదీలలో జరుగుతున్నాయని. రాష్ట్ర నలుమూలల నుండి వందలాది మంది కాకలుదీరిన మహిళా ఉద్యమ నాయకులు ప్రతినిధులుగా హాజరవుతున్నారు. రాష్ట్రంలో శ్రామిక మహిళలు ఎదుర్కొంటున్న ప్రత్యేక సమస్యలు, ఆర్థిక, రాజకీయ, సామాజిక, ఉద్యోగ భద్రత తదితర అంశాలపై చర్చించి భవిష్యత్తు ఉద్యమ కార్యాచరణను రూపొందిస్తారు. ఇందులో భాగంగా మొదటి రోజు అక్టోబర్ 5 ఉదయం 11–00 గంటలకు ఎస్పిఎం క్రికెట్ గ్రౌండ్ నుండి ఎస్బిఐ బ్యాంక్ రాజీవ్ గాంధీ చౌరస్తా వరకు భారీ ప్రదర్శన, 11–30 గంటలకు "బహిరంగ సభ" జరుగుతుంది. ఈ ప్రదర్శన, బహిరంగ సభలో అఖిల భారత రాష్ట్ర కార్మిక నాయకులు పాల్గొని ప్రసంగిస్తారని తెలిపారు. కావున 5న జరిగే కార్మిక ప్రదర్శన, బహిరంగ సభలో అన్ని రకాల స్కీమ్ వర్కర్లతో పాటు ఇతర రంగాల కార్మికవర్గం, శ్రామిక మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు మండల నాయకులు మోరేష్. నగేష్. వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## సైబర్ నేరగాళ్ల పట్ల సింగరేణి ఉద్యోగులు అప్రమత్తంగా ఉండాలి

**సింగరేణి ఛైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ ఎన్ బలరామ్**

మంచిర్యాల ,30,సెప్టెంబర్ (ప్రజాజ్యోతి)



సైబర్ నేరాల పట్ల సింగరేణి ఉద్యోగులు అప్రమత్తంగా ఉండాలని, ఉద్యోగులు తమకు వచ్చిన లాభాల బోనస్ ,దసరా అడ్వాన్సు వేతనం డబ్బులను ,అలాగే ఈయబోయే దీపావళి బోనస్ సొమ్మును సద్వినియోగం చేసుకోవాలని సింగరేణి చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ ఎన్ బలరామ్ కోరారు. ఉద్యోగుల ఖాతాల్లో నగదు జమ అవుతున్న సందర్భంగా ఆయన కొన్ని సూచనలు చేశారు. సైబర్ నేరగాళ్ల పట్ల అప్రమత్తత అవసరమని వారి మాయమాటలు నమ్మి ఏ ఒక్కరు మోసపోవద్దని, బ్యాంకు నుంచి ఫోన్ చేస్తున్నామని, ఓటీపీ, ఇతర వివరాలు చెప్పమని ఎవరైనా అడిగితే ఎట్టి పరిస్థితుల్లో నమ్మవద్దని, మీ వ్యక్తిగత విషయాలు ఖాతా, ఆధార్, పాన్ తదితర వివరాలను ఎవరికి షేర్ చేయవద్దన్నారు. అదేవిధంగా అనుమానాస్పద లింక్స్ ను ఓపెన్ చేయవద్దని. సంస్థ కల్పించిన అలవెన్స్ ల నగదుతో కుటుంబ సభ్యులతో దసరా, దీపావళి వేడుకలను ఆనంద ఉత్సవాల మధ్య జరుపుకోవాలని కోరారు. ఈ సందర్భంగా సింగరేణి సంస్థ ఉద్యోగులకు, అధికారులకు వారి కుటుంబ సభ్యులకు , ప్రజలకు దసరా ,దీపావళి శుభాకాంక్షలు తెలిపారు.

## ఎమ్మెల్సీ దండేవిట్టల్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరిన జాడి వనిత



**సిర్పూర్ టౌన్: సెప్టెంబర్ 30, ప్రజా జ్యోతి న్యూస్: ప్రతినిధి కబీర్ అహ్మద్:**
కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా సిర్పూర్ (టి) నియో జకవర్గంలోని పెంచికల్పేట్ మండలం ఎల్లూరు గ్రామా నికి చెందిన జాడి వనిత సంతోష్ నాయకులతో కలిసి ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ఎమ్మెల్సీ దండే విట్టల్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నా రు. కాంగ్రెస్ పార్టీలో చేరిన జాడి వనిత సంతోష్ లను ఆహ్వానించి పార్టీ కండవ కప్పిన ఎమ్మెల్సీ దండే విటల్, పార్టీలో చేరిన జాడి వనిత సంతోష్ మాట్లాడు తూ,, సిర్పూర్(టి) నియో జకవర్గం అభివృద్ధి దండే విటల్ గారి నాయకత్వం లో కాంతి పడుతుందని అన్నారు. స్వచ్ఛందంగా కాంగ్రెస్ పార్టీలో చేరుతు న్నట్టు వారు తెలిపారు.ఈ సందర్భంగా ఎమ్మెల్సీ దం. డే విఠల్ మాట్లాడుతూ నియోజకవర్గంలో పార్టీ బలోపేతానికి కలిసి కట్టుగా కృషి చెయ్యాలని కార్యకర్తలకు సూచించారు ఈ కార్యక్రమంలో తాజా మాజీ ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు

## పేదలకు బియ్యం పంపిణి చేస్తున్న సామాజిక కార్యకర్త చప్పిడి ప్రకాశ్



**సిర్పూర్ (టి)బీ సెప్టెంబర్ 30 ప్రజా జ్యోతి న్యూస్: ప్రతినిధి కబీర్ అహ్మద్:**
కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా సిర్పూర్(టి) నియో జకవర్గంలోని పెంచికల్పేట్ మండలం బొంబాయిగూడ గ్రామానికి చెందిన ఆర్థిక పరిస్థితులు బాగాలేని నిరు పేద లైనా నాలుగు కుటుం బాలకు 25 కిలోల చొప్పు న(1) క్వింటల్ బియ్యాన్ని సామాజిక కార్యకర్త చప్పిడి ప్రకాశ్ ఆధ్వర్యంలో పం పిణీ చేశారు. వారి తండ్రి స్వర్గీయ చప్పిడి పెంట య్య జ్ఞాపకర్థం నిరుపేదకు బియ్యం పంపిణి చేశారు. ఈ సందర్బంగా అమాజిక కార్యకర్త చెప్పడి ప్రకాష్ మాట్లాడుతూ ఉన్నదాంట్లో కొంతైనా ఇలాంటి నిరుపేద కుటుంబాలకు సహాయం అందిస్తే కొంత వరకు వారి జీవన ఆధారానికి తొడ్పా డుతుందని అన్నారు ఈ లాంటి పేదలకు సాయం చేస్తుందుకు పలువురు హర్షం వ్యక్తం చేస్తున్నారని పేర్కొన్నారు. ఇలాంటి మరెన్నో కార్యక్రమాలు నిర్వహిస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు చౌదరి గుండయ్య ఆనంద్, ప్రసన్న, మహేశ్ లతదితరులు పాల్గొన్నారు

## పేకాట ఆడుతున్న ఏడుగురిని పట్టుకున్న కాగజ్నగర్ రూరల్ పోలీసులు

**నిందితులను అదుపు లో తీసుకొని పేకాటకు ఉపయోగించిన వస్తు వులు నగదును స్వాధీనం**
**కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్న ఎస్ఐ సందీప్**



**సిర్పూర్ (టి): సెప్టెంబర్ 30 ప్రజా జ్యోతి న్యూస్: ప్రతినిధి కబీర్ అహ్మద్:**
కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా సిర్పూర్ (టి) నియో జకవర్గంలోని సిర్పూర్ కాగజ్నగర్ రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలో గల బారె గుడా గ్రామ శివారులో అక్రమంగా పేకాట ఆడు తున్న ఏడుగురిని కాగజ్న గర్ రూరల్ ఎస్సై సందీప్ తన సిబ్బందితో కలిసి దాడి చేసి పట్టుకున్నారు. ఈ దాడిలో నిందితులను అదుపులోకి తీసుకొని, వారి నుండి పేకాటకు ఉపయోగించిన వస్తువుల లతోపాటు నగదును స్వాధీనం చేసుకున్నామని అన్నారు ఈ సంఘటనపై కేసు నమోదు చేసి,దర్యా ప్తు చేస్తున్నామని అన్నా రు.తదుపరి చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని అన్నారు. ఈ సందర్భంగా ఎస్సై సందీప్ మాట్లాడుతూ! పోలీస్ స్టేషన్ పరిధిలో ఎలాంటి అక్రమ కార్య కలాపాలను సహించేది లేదని అన్నారు.సామాజిక క్రమశిక్షణకు భంగం కలిగిం చే వ్యక్తులపై కఠినంగా వివహరిస్తామని అన్నారు. ప్రజలు ఇలాంటి అక్రమ కార్యకలాపాలను గమ నించినప్పుడు పోలీసులకు సమాచారం అందించాలని కోరారు.ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొ న్నారు.

## స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణకు పటిష్ట కార్యాచరణ

**పెద్దపల్లి :** జిల్లాలో ప్రశాంతంగా స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణకు పటిష్ట కార్యాచరణ అమలు చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణ పై జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మంగళవారం డిసిపి కరుణాకర్ తో కలిసి సమీకృత జిల్లా కలెక్టరేట్ లో సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ రాష్ట్రంలో ఎంపిటిసి, జెడ్పిటి సి , గ్రామ పంచాయతీ సాధార ణ ఎన్నికల నిర్వహణకు రాష్ట్ర ఎన్నికల సంఘం షెడ్యూల్ విడుదల చేసిందని అన్నా రు. రెండు విడతలలో స్థానిక సంస్థలను, 3 విడతల్లో గ్రామ పంచాయతీ ఎన్నికలు జరుగుతాయని అన్నారు.

## వృద్ధ మహిళ ఇంట్లో భారీ చోరీ

**సూర్యాపేట :** సూర్యాపేట జిల్లా కేంద్రంలోని కృష్ణా నగర్ కాలనీలో దారుణమైన చోరీ జరిగింది. ఓ వృద్ధ మహిళ ఇంట్లో నుంచి సుమారు 40 తులాల విలువైన బంగారు బిస్కెట్లు సహా రూ. 8 లక్షల నగదు మాయమయ్యాయి . ఒంటరిగా ఉన్న మహిళను లక్ష్యంగా చేసుకుని ఈ చోరీ జరగడం స్థానికంగా కలకలం రేపింది . కుటుంబ సభ్యులు ఈ చోరీ వెనుక ఇంటిలో వృద్ధురాలి దగ్గర కేర్ టేకర్గా పనిచేస్తున్న మహిళపైనే తీవ్ర అనుమానం వ్యక్తం చేస్తున్నారు . గత మూడు నెలలుగా వృద్ధురాలి వద్ద కేర్ టేకర్గా పనిచేస్తున్న కరీమా బేగం అనే మహిళపైనే ప్రధానంగా అనుమానాలు ఉన్నా యని ఫిర్యాదు చేయడంతో సమాచారం అందుకున్న సూర్యాపేట పట్టణ పోలీసులు వెంటనే రంగంలోకి దిగారు . అనుమానితురాలైన కరీమా బేగంను అదుపులోకి తీసుకొని విచారణ చేపట్టారు . ఈ భారీ చోరీకి సంబంధించి క్లూస్ టీమ్ మరియు డాగ్ స్క్వాడ్ బృందాలతో పోలీసులు ఇంట్లోనూ, పరిసర ప్రాంతాల్లోనూ ఆధారాలు సేకరిస్తున్నారు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తును ముమ్మరం చేశారు .

## స్థానిక ఎన్నికల కోడ్ నియమావళి పాటించాలి జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్

**జగిత్యాల :** అన్ని రాజకీయ వర్గాల ప్రతినిధులు ఎన్నికల నియమావాళి తూ.చ తప్పకుండ పాటించాలని జిల్లా కలెక్టర్ బి సత్యప్రసాద్ సూచించారు.మంగళవారం కలెక్టరేట్ లో రాజకీయ పార్టీ ప్రతినిధులతో ఏర్పాటు చేసిన సమావేశంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రానున్న రోజుల్లో స్థానిక ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో సోమవారం నుండి ఎన్నికల నిబంధనలు అమలులో ఉన్నందున రాజకీయ పార్టీలకు సంబంధించిన గోడ వ్రాతలు, గోడ పత్రికలు, ఫ్లెక్సీ బ్యానర్లు తొలగించవలసిందిగా ఆయా పార్టీల ప్రతినిధులను కోరారు.ఎన్నికలు జరుగు ప్రాంతాల్లో అనుమతులు లేని సమావేశాలు నిర్వహించరాదని తెలిపారు. ఎన్నికల నిబంధనలకు లోబడి అనుమతులు తీసుకొని సమావేశాలు, గోడ వ్రాతలు, గోడ పత్రికలు ఏర్పాటు చేసుకోవాల్సిందిగా కోరారు.అదేవిధంగా రాజకీయ నేతల విగ్రహాలకు ముసుగులు వేయడం జరుగుతుందని తెలిపారు. ఎన్నికల సమయంలో జిల్లా కలెక్టరేట్ లో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు.ఏదైన సమస్యలు ఉంటే కంట్రోల్ రూమ్ నెంబర్:9666234383 సంప్రదించాలని కోరారు..ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ బి రాజా గౌడ్, జడ్పీ సీఈఓ గౌతంరెడ్డి, డిపిఓ మదన్మోహన్, సంబంధిత అధికారులు, పలు రాజకీయ పార్టీ ప్రతినిధులు పాల్గొన్నారు.

## అధికారుల నిర్లక్షానికి బలైన అవుట్డోర్ మీడియా ఓనర్స్ అసోసియేషన్ సభ్యుడు

**స్పందించిన అవుట్డోర్ మీడియా ఓనర్స్ అసోసియేషన్**
**బాదితుడు నరసింహ కుటుంబానికి కు రూ.5 లక్షల ఆర్థిక సహాయం**

**హైదరాబాద్ :** అధికారుల నిర్లక్షానికి అవుట్డోర్ మీడియా ఓనర్స్ అసోసియేషన్ సభ్యుడు నరసింహ బలైనపోయారు.దీనిని అవుట్డోర్ మీడియా ఓనర్స్ అసోసియేషన్ తీవ్రంగా ఖండించింది. స్పందించిన అవుట్డోర్ మీడియా ఓనర్స్ అసోసియేషన్ బాదితుడు నరసింహ కుటుంబానికి రూ.5 లక్షల ఆర్థిక సహాయం అందించి బాసటగా నిలిచారు.తెలంగాణ అవుట్డోర్ మీడియా ఓనర్స్ అసోసియేషన్ కు చెందిన నరసింహ (37 ) ఇటీవల ప్రభుత్వ నిర్ణయాల వలన తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొని ప్రాణాలు కోల్పోయారు. మునిసిపల్ అడ్మినిస్ట్రేషన్ యొక్క కమిషనర్ మరియు డైరెక్టర్(అఆఓం)సర్క్యులర్ వలన (ప్రస్తుతం ఉన్న హోర్డింగ్స్ పై టాక్సలు తీసుకోకపోవడం) . ఈ కారణం తో మా సభ్యుడి వద్ద ఉన్న నాలుగు హోర్డింగ్స్ లో ఒకదాన్ని హైడ్రా అధికారులు తొలగించారు. మిగతా హోర్డింగ్స్ కూడా తొలగించబడతాయన్న భయంతో, ఆయనే స్వయంగా మిగతా మూడు హోర్డింగ్స్ ను తొలగించాల్సి వచ్చింది. ఈ పరిస్థితుల వలన ఆయనకు జీవనాధారమైన ఆదాయం పూర్తిగా కోల్పోయి, భూమి యజమానులకు రెంట్లు చెల్లించలేని పరిస్థితి ఏర్పడింది. అప్పులు ఎక్కువై, ఆర్థిక ఇబ్బందులు తీవ్రమయ్యాయి.అతని కుటుంబసభ్యులు తో కొన్ని రోజుల నుంచి నాకు గుండె దడగా ఉంది ఎం అవుతుంది అర్థం అవట్లేదు అని అతని బాధ చెప్పుకోవటం జరిగింది.ఈ ఒత్తిడితో ఆయనకు రక్తపోటు పెరగడం వల్ల మెదడులో రక్తం గడ్డ కట్టి, 18-09-2025న హయత్ నగర్లోని సన్రైజ్ హాస్పిటల్లో చికిత్స కోసం చేరారు. అయితే, చికిత్స పొందుతున్న సమయంలో వవ నెల 20 న కన్నుమూశారు.ఈ ఘటన ప్రభుత్వ నిర్ణయాల వల్ల నేరుగా జరిగిన దురదృష్టకర పరిణామంగా నిలిచింది.తెలంగాణ అవుట్డోర్ మీడియా ఓనర్స్ అసోసియేషన్ తరఫున నరసింహ గారి కుటుంబ సభ్యుల పట్ల సంతాపం వ్యక్తం చేస్తూ, వారికి ఆర్థిక సహాయంగా ?4,00,000/- ఫిక్స్ డిపాజిట్,లక్ష రూపాయల నగదును కుటుంబ సబ్యులకు అందజేశారు. నరసింహకు భార్య మరియు ఇద్దరు పిల్లలు ఉన్నారు.

## హైదరాబాద్ క్రికెటర్ తిలక్ వర్మకు ఘన స్వాగతం

**హైదరాబాద్ :** ఆసియా కప్ ఫైనల్లో అద్భుత ప్రతిభ కనబరిచి టీమిండియాకు విజయం సాధించడంలో కీలకపాత్ర పోషించిన హైదరాబాదీ క్రికెటర్ తిలక్ వర్మ కు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఘన స్వాగతం తెలిపింది.ముఖ్యమంత్రి శ్రీ అనుముల రేవంత్ రెడ్డి గారి ఆదేశాల మేరకు, ఈ రోజు శంషాబాద్ విమానాశ్రయంలో తెలంగాణ క్రీడాశాఖ తరపున తెలంగాణ స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శివసేనారెడ్డి గారు, ఎండి సోనీ బాలాదేవి గారు తిలక్ వర్మను సత్కరించారు.పాకిస్తాన్తో జరిగిన ఫైనల్ మ్యాచ్లో అద్భుత ప్రతిభ కనబరిచి, తెలంగాణకే కాకుండా దేశానికి కీర్తి తెచ్చిన తిలక్ వర్మను శివసేనారెడ్డి గారు అభినందించారు. క్లిష్ట పరిస్థితుల్లో జట్టును గెలిపించిన తిలక్ వర్మ ప్రదర్శన యువ క్రీడాకారులకు స్ఫూర్తిగా నిలుస్తుందని ఆయన పేర్కొన్నారు.ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి గారు ప్రత్యేక అభినందనలు తెలియజేశారని శివసేనారెడ్డి గుర్తు చేశారు.ఈ కార్యక్రమంలో క్రీడాశాఖ, పోలీస్ శాఖ, ప్రోటోకాల్ విభాగం అధికారులు పాల్గొన్నారు.

## కరీంనగర్లో ఘనంగా పోలీసు అధికారుల పదవీ విరమణ సన్మానం




**కరీంనగర్ :** కరీంనగర్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో వివిధ హోదాల్లో సుదీర్ఘకాలం పాటు విశేష సేవలందించి మంగళవారంనాడు పదవీ విరమణ పొందిన ముగ్గురు పోలీసు అధికారులను కరీంనగర్ పోలీస్ కమిషనర్ గౌష్ ఆలం ఐపీఎస్ ఘనంగా సన్మానించారు. పదవీ విరమణ పొందిన వారిలో కరీంనగర్ సి.ఎస్.బి. లో ఎస్సైగా పనిచేసిన ఆర్.రవీందర్ రెడ్డి (42 సంవత్సరాలు), టూ టౌన్ పోలీస్ స్టేషన్ లో లో ఏఎస్సైగా పనిచేస్తున్న ఎన్. భాస్కరచారి (42 సంవత్సరాలు), కరీంనగర్ రూరల్ పిఎస్ లో హెడ్ కానిస్టేబుల్ గా కె.వెంకటేశ్వర్లు పనిచేస్తున్న (35 సంవత్సరాలు) లు ఉన్నారు. వీరంతా తమ ఉద్యోగ జీవితంలో పోలీసు శాఖకు అంకితభావంతో సేవలందించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో పోలీస్ కమిషనర్ గౌష్ ఆలం మాట్లాడుతూ, ప్రతి ప్రభుత్వ ఉద్యోగికి పదవీ విరమణ ఒక సాధారణ ప్రక్రియ అని, అయితే అనేక సవాళ్లతో కూడుకున్న పోలీస్ ఉద్యోగాన్ని విజయవంతంగా పూర్తి చేసి పదవీ విరమణ పొందడం ఒక గొప్ప విజయమని కొనియాడారు. పోలీసు అధికారులు అందించిన సేవలకు వారి కుటుంబ సభ్యుల సహకారం ఎంతో కీలకమని ఆయన గుర్తు చేశారు. పదవీ విరమణ పొందుతున్న అధికారులు తమ ఆరోగ్యాన్ని జాగ్రత్తగా చూసుకోవాలని సూచించారు.అనంతరం, పోలీస్ కమిషనర్ స్వయంగా పదవీ విరమణ పొందుతున్న అధికారులను పూలమాలలు వేసి, శాలువాలతో సత్కరించారు. వారికి జ్ఞాపికలను అందజేసి, వారి భవిష్యత్తుకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ డీసీపీలు వెంకటరమణ, భీం రావు రిజర్వు ఇన్స్పెక్టర్ కిరణ్ కుమార్(సంక్షేమం), కరీంనగర్ పోలీస్ అసోసియేషన్ అధ్యక్షులు ఎస్సై మామిడి సురేందర్ ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## ఆర్టీసీ కండక్టర్ ఆడెపు సమ్మయ్యకు పదవి విరమణ సన్మానం




**మంచిర్యాల, 30, సెప్టెంబర్( ప్రజా జ్యోతి )**
మంచిర్యాల టిజిఎస్ఆర్టీసీ లో కండక్టర్ గా పనిచేస్తూ మంగళవారం పదవీ విరమణ పొందుతున్న ఆడెపు సమ్మయ్య దంపతులను మంచిర్యాల బస్ డిపో లో ఏర్పాటు చేసిన పదవి విరమణ కార్యక్రమం లో ఘనంగా సన్మానించారు. వారి శేష జీవితం కార్మిక వర్గ శ్రేయస్సుతో పాటుగా ప్రజా సేవలో ఉండాలని అలాగే వారి కుటుంబ సభ్యులకు అలాగేఆయురారోగ్యాలు అష్టైశ్వర్యాలు కలగాలని వక్తలు కోరారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర ఎస్సి,ఎస్టి కమిషన్ సభ్యులు రేణికుంట్ల ప్రవీణ్, డిపో సిబ్బంది, ఇతరులు పాల్గొన్నారు.

## దుర్గాదేవి వద్ద హెూమం, అన్నదానం..

**వాంకిడి,సెప్టెంబర్ 30(ప్రజాజ్యోతి)**



వాంకిడి మండల కేంద్రంలోని లక్ష్మీ నగర్ కాలనీలో దేవి శరన్నవరాత్రులలో ఎనిమిదవ రోజు దుర్గాష్టమి సందర్భంగా టీం త్రిశూల్ దుర్గాదేవి మహిళా మండలి ఆధ్వర్యంలో మహిళలు దేవికి ప్రత్యేక పూజలు గావించి, కుంకుమార్చన, అభిషేకాలు చేసి, నూతన వస్త్రాలతో , అలంకరించారు, ప్రతి ఒక్కరూ సుఖశాంతులతో ఉండాలని, పంటలు సమృద్ధిగా పండాలని, హెూమం నిర్వహించారు, తదనంతరం మహా అన్నప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించారు, మండల కేంద్రంలోని భక్తులు ఈ అన్నప్రసాద కార్యక్రమంలో పాల్గొని దేవి ప్రసాదాన్ని స్వీకరించారు, ఈ కార్యక్రమంలో టీం త్రిశూల్ మహిళా మండలి సభ్యులు స్వాతి, సంధ్య, జయ, లక్ష్మి కమలా, శాంత, మనీషా, సత్యక్క, కళావతి, లక్ష్మి, రాధా, ఇందు,, తదితరులు పాల్గొన్నారు.

## సద్దుల బతుకమ్మ వేడుకలు



**వాంకిడి,సెప్టెంబర్ 30(ప్రజాజ్యోతి)**




వాంకి మండలంలోని ఖిరిడీ గ్రామ ఆడపడుచులు ఏడు వాడలో బతుకమ్మ పండుగను ఘనంగా నిర్వహించడం జరిగింది ఈ బతుకమ్మ పండుగను పురస్కరించుకొని ప్రతి ఒక్క వాడకు వెళ్లి ఎవరు పూలతో అందంగా ముస్తాబు తయారు చేస్తారో వాళ్లకు మొదటి బహుమతిగా ఇవ్వడం జరిగింది ఈ కార్యక్రమం మాలి సంక్షేమ సంఘం కొమురం భీం జిల్లా అధ్యక్షులు సెండే వాసు ఆధ్వర్యంలో బహుమతులు ఇవ్వడం జరిగింది ఈ కార్యక్రమం లో వాంకిడి మండల్ మాజీ వైస్ ఎంపీపీ సెండే రాజ్ కుమార్ మాలి సంఘం గ్రామ అధ్యక్షులు సెండే హనుమంతు గ్రామ పటేల్ లోబడే సంతోష్ మాలి సంఘం గ్రామ యూత్ అధ్యక్షులు సెండే శ్యామ్ రావు గ్రామ పెద్దలు మందాడే పోసెట్టి అదే బాబాజీ గ్రామ యువకులు సెండే రాజేష్ మొహర్లె చందు చౌదరి దిలీప్ సెండే రాజు అదే గోపాల్ మాలి సంఘం గ్రామ యువకులు తదితరులు పాల్గొన్నారు.

## సిర్పూర్ (టి)లోని పలు కాలనీలో మహిళలు, యువతులు,చిన్నారులు నూతన వస్త్రాలు ధరించి బతుకమ్మను పేర్చి

**బతుకమ్మ బతుకమ్మ ఉయ్యాలో అంటూ పాత సాంప్రదాయం ప్రకారం**
**అత్యంత భక్తి శ్రద్ధలతో భక్తి గీతాలు పాడుతూ**
**కనుల పండుగగా సద్దుల బతుకమ్మ వేడుకలను ఘనంగా నిర్వహించారు**

**సిర్పూర్(టి): సెప్టెంబర్ 30, ప్రజాజ్యోతి న్యూస్: ప్రతినిధి కబీర్ అహ్మద్:**



కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా సిర్పూర్(టి) మండల కేంద్రంలోని వెంకటేశ్వర ఆలయంలో,ఎస్టీ కాలనీ, బెస్తవాడ,మేదరి వాడ, గొల్లవాడ,ఎస్టి కాలనీ, మేసన్ కాలనీ,శిమ్లా నగర్ పాతేట్ల గూడా,కంసలి వాడ,మంగలివాడ, గోవిందుపూర్ హనుమాన్ ఆలయం ముందర ఆయా కాలనీలకు చెందిన మహి ళలు,యువతులు, చిన్నా రులు నూతన వస్త్రాలు ధరించి తీరక్క పూలతో పేర్చిన బతుకమ్మను సాం ప్రదాయం ప్రకారం అత్యం త భవిష్యత్తులతో బతు కమ్మ బతుకమ్మ ఉయ్యా లో అంటూ బతుకమ్మను ఆడుతూ చూపరులను ఉత్తేజకరంగా భక్తి గీతాలు గౌరవ మను పూజించారు. ఎంగిలిపూలతో ప్రారంభ మైన ఈ బతుకమ్మ పద్దుల బతుకమ్మతో ముగించారు. అనంతరం పలు కాలనీలో వృద్ధులు మహిళలు మాట్లాడుతూ! సంస్కృతి సాంప్రదాయానికి ప్రతీక ఈ బతుకమ్మ పండుగ అని అన్నారు. ఈ పండగను పూలతో భగవంతుని పూజిస్తామని అన్నారు. బతుకమ్మ పండుగ రోజున పూలని దైవంగా భావించి పూజించే గొప్ప పండుగ అని అన్నారు.